www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 12 ఏప్రిల్ 2024
8 పేజీలు

ఏలూరు | పశ్చిమ గోదావరి

ఆరని 'టిక్కెట్' చిచ్చు..!

రోజులు గడుస్తున్నా అదే తీరు
అధినాయకుల తీరుతో తలపట్టుకుంటున్న నేతలు
రావణకాష్టంలా మారిన 'ఉండి' వ్యవహారం
నరసాపురం, పోలవరంలో కొరవడిన సఖ్యత
తణుకులో విడివాడ తిరుగుబాటు ధోరణిలోనే

తణుకులో విడివాడ అనుచరుల ఆందోళన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

టిడిపి, జనసేనలో టిక్కెట్ మంటలు చల్లారని పరిస్థితి నెలకొంది. అభ్యర్థుల ప్రకటన జరిగి రోజులు గడుస్తున్నా రోజురోజుకూ సమస్య పెరగడం తప్పితే చల్లారడం లేదు. అధినాయకుల నిర్ణయాలు తలనొప్పిగా మారాయంటూ ఆయా పార్టీల కేడర్‌లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్పటికీ పలు నియోజవకర్గాల్లో టిడిపి, జనసేన నాయకుల మధ్య సయోధ్య కుదరకపోవడంతో గెలుపోటములపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న అంచనాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఉండి నియోజకవర్గ సమస్య రావణకాష్టంలా మండుతూనే ఉంది. ఉండి స్థానానికి సిట్టింగ్ ఎంఎల్‌ఎ మంతెన రామరాజును అభ్యర్థిగా టిడిపి ప్రకటించింది. దీంతో ఉండి టిక్కెట్ ఆశించిన మాజీ ఎంఎల్‌ఎ వేటుకూరి శివరామరాజు తిరుగుబాటుకు దిగారు. ఇండిపెండెంట్‌గా పోటీచేసేందుకు సిద్ధమై విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శివరామరాజును దారికి తెచ్చుకోవడంలో టిడిపి అధిష్టానం విఫలమైంది. మళ్లీ ఉండి అభ్యర్థిగా ఉన్న రామరాజును మార్పుచేసి ఆ టిక్కెట్ కనుమూరి రఘురామకృష్ణంరాజుకు ఇచ్చేందుకు టిడిపి సిద్ధమైంది. దీంతో రామరాజు అనుచరులు కొద్దిరోజులుగా తీవ్ర ఆందోళనకు దిగిన పరిస్థితి నెలకొంది. జరుగుతున్న పరిణామాలు గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితి ఏర్పడిందన్న అంచనాలు వేస్తున్నారు. నరసాపురం అసెంబ్లీ టిక్కెట్ పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించడంతో బొమ్మిడి నాయకర్‌కు ఆ పార్టీ టిక్కెట్ ఇచ్చింది. టిడిపి మాజీ ఎంఎల్‌ఎ మాధవనాయుడు, ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు మధ్య కోల్డ్‌వార్ సాగుతోంది. దీంతో మాధవనాయుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేయనున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇటీవల నరసాపురంలో జరిగిన చంద్రబాబు సభకు జనసమీకరణలోనూ నాయకులు విఫలమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తాయి. జనసేనలో చేరిన కొత్తపల్లి సుబ్బారాయుడు సర్దుకున్నట్లు కనిపిస్తున్నా ఇంకా పూర్తిస్థాయిలో సమస్య సర్దుకోలేదన్న చర్చ సాగుతోంది. టిడిపి, జనసేన నాయకుల్లో నెలకొన్న విభేదాలు ఇబ్బందికరంగా మారాయన్న చర్చ కొనసాగుతోంది. ఇక తణుకు నియోజకవర్గం టిక్కెట్ టిడిపి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణకు ఇచ్చారు. జనసేన నుంచి టిక్కెట్ ఆశించిన విడివాడ రామచంద్రరావు ఇప్పటికీ అలక వీడలేదు. బుధవారం తణుకులో జరిగిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ పర్యటన సందర్భంగాను విడివాడ అనుచరులు నిరసనకు దిగిన పరిస్థితి నెలకొంది. ఇది స్థానిక టిడిపి, జనసేన నేతలకు తలనొప్పిగా మారింది.

పోలవరం, నూజివీడులోనూ అదే పరిస్థితి

పొత్తులో భాగంగా పోలవరం టిక్కెట్ జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజుకు కేటాయించారు. నియోజకవర్గంలో టిడిపి నేతల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. పైకి సర్దుకున్నట్లు కనిపించినా ఇప్పటికీ బొరగం శ్రీనివాస్‌కు టిక్కెట్ ఇవ్వాలంటూ మాట్లాడుతున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికీ జనసేన అభ్యర్థి పోలవరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో వెనుకబడిన పరిస్థితి ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. టిడిపికి ఇస్తే గెలిచే టిక్కెట్ అని, జనసేనకు ఇవ్వడంతో పరిస్థితి అనుకూలంగా లేదన్న భావన టిడిపి నేతల్లో వ్యక్తమవుతోంది. నూజివీడు టిక్కెట్ వైసిపి నుంచి వచ్చిన కొలుసు పార్థసారధికి టిడిపి ఇచ్చింది. దీంతో టిక్కెట్ ఆశించిన ముద్రబోయిన వెంకటేశ్వరరావు ఇండిపెండెంట్ పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇది టిడిపికి సమస్యగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అధినాయకుల తీరుతోనే సమస్య అంటూ చర్చ

టిడిపి, జనసేనలో టిక్కెట్ల సమస్యలకు అధినాయకుల తీరే ప్రధాన కారణమన్న చర్చ నడుస్తోంది. ఉండి టిక్కెట్ రామరాజుకు ఇచ్చేటప్పుడు టిక్కెట్ ఆశిస్తున్న శివరామరాజును టిడిపి అధిష్టానం ..6లో

మహనీయులు జ్యోతిరావు పూలే

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి - భీమవరం

సామాజిక మార్పు కోసం తన జీవిత కాలాన్ని త్యాగం చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన ఆదర్శనీయులని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతులు శాఖ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు ఎంతో అవసరమని గుర్తించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన 21 ఏళ్ల వయసులో అట్టడుగు వర్గాల బాలికల చదువు కోసం 1848 ఏళ్లలో మొదటి సారిగా బాలికలకు పాఠశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి.మహేశ్వరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సహాయ అధికారి కలిదిండి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రామరాజుకే టిక్కెట్ ఇవ్వాలని ఆందోళన



సీతారామలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న కార్యకర్తలు

వార్త మెయిన్‌లో..

మాట్లాడుతున్న ముద్రగడ పద్మనాభం

21 సీట్లు వెనక్కి ఇచ్చేయండి

పవన్‌కళ్యాణ్‌పై ముద్రగడ విమర్శలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

జనసేన పార్టీని మూసుకుని పవన్ కళ్యాణ్ సినిమాలు చేసుకుంటే బాగుంటుందని, 21 సీట్లు వెనక్కి ఇచ్చేయండని కాపు ఉద్యమ నేత, వైసిపి రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సూచించారు. కొంతమంది తనను తెరచాటు నుంచి సపోర్టు చేయొచ్చు కదా అని అడిగారని, తాను పవన్‌కు ఎందుకు సపోర్టు చేయాలని ఆయన ప్రశ్నించారు. తనకు తెరచాటు రాజకీయాలు చేతకాదని, ఏదైనా బహిరంగంగానే చేస్తానని తెలిపారు. 'పవన్ కళ్యాణ్ మీరు సినిమాల్లో నటించండి, రాజకీయాల్లో నటించి మోసం చేయకండి, యువతను పాడు చేయకండి' అంటూ ముద్రగడ పవన్ కళ్యాణ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెం మాగంటి ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన కాపు ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ ఇవాళ పేదలు నోట్లోకి ఐదేళ్లు వెళ్తున్నాయంటే జగన్ ..6లో

ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు
కలెక్టర్ ప్రసన్న వెంకటేష్
మధ్యపేజీల్లో..

ప్రముఖుల పుట్టిల్లు.. పాలకొల్లు
మధ్యపేజీల్లో

పోల్‌రాజు కెనాల్‌కు తాగునీరు విడుదల
8లో..

గోదావరిలో దూకి కుటుంబం ఆత్మహత్య

భర్త మృతదేహం లభ్యం - లభ్యం కాని భార్య, కుమార్తె ఆచూకీ

గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలో చించినాడ బ్రిడ్జిపై నుంచి గోదావరిలోకి దూకి ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన చించినాడ పరిసర ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొంతకాలంగా ఉద్యోగం రీత్యా భీమవరానికి చెందిన బొంతు కిషోర్ (32) అతని భార్య యోజన (26), కుమార్తె నిధిశ్రీ (2) అమలాపురంలో ఉంటున్నారు. అయితే ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ఆటోలో చించినాడ బ్రిడ్జి వద్దకు వచ్చి బ్యాగు, చెప్పులు, మొబైల్ పుట్ పాత్‌పై వదిలి గోదావరిలో దూకారు. దీంతో స్థానికుల సమాచారంతో గురువారం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా కిషోర్ మృతదేహం లభ్యమైంది. భార్య యోచన, కుమార్తె నిధిశ్రీ ఆచూకీ తెలియరాలేదని పోలీసులు తెలిపారు. కిషోర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించి మిగిలిన వారి కోసం పోలీసులు రాత్రి వరకూ గాలించినా ప్రయోజనం లేదు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

ఏలూరు అర్బన్: జ్యోతిరావు పూలే మహారాష్ట్రకు చెందిన భారతీయ సామాజిక కార్యకర్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త అని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి తెలిపారు. జ్యోతిరావు పూలే 197వ జయంతి కార్యక్రమం సందర్భంగా గురువారం ఏలూరు పవరుపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.కిషోర్ అధ్యక్షతన జ్యోతిరావు పూలేకి ఘన నివాళులర్పించారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.సోమయ్య తొలుత జ్యోతిరావు పూలే, సావిత్రిబాయ్ పూలే చిత్రపటాలకు పూలమాల వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎ.రవి మాట్లాడుతూ పూలే అంటరానితనాన్ని, కుల వ్యవస్థను నిర్మూలించడానికి కృషి చేసిన మహానుభావుడన్నారు. జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రిబాయ్ పూలే ఇద్దరు మహిళలకు, అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.సత్యనారాయణ, శారద పాల్గొన్నారు.

విద్య ద్వారానే సమాజం పురోభివృద్ధి సాధిస్తుందని నమ్మిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం స్థానిక ఆర్ఆర్ పేటలోని బిసి సబ్ ప్లాన్ - ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక ఆధ్వర్యంలో పూలే 197వ జయంతి ఘనంగా నిర్వహించారు. బిసి సబ్‌ప్లాన్, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు సాధన పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ సభ్యులు మేతర అజయ్ బాబు, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, కెవిపిఎస్ నాయకులు బాలరాజు పాల్గొన్నారు.

ఏలూరు సిటీ: మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా గురువారం స్థానిక పవర్ పేట బడేటి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి టిడిపి ఏలూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈయనతో పాటు టిడిపి రాష్ట్ర బిసి సెల్ నాయకుడు జంపా సూర్యనారాయణ, మాజీ ఈడా ఛైర్మన్ మధ్యాహ్నపు బలరాం, జిల్లా బిసి నాయకుడు భీమవరపు పాపారావు, ఏలూరు నగర బిసి సెల్ అధ్యక్షుడు వీరంకి త్రినాథ్, బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఏలూరు కొత్త రోడ్‌లోని నవసమాజ్ సొసైటీ కార్యాలయంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షీరామ్‌ల చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అందుగల రతన్ కాంత్, బుంగా యేసు, కర్రే అంబేద్కర్, భూపతి అప్పారావు, పాస్టర్ అబ్రహం, ఎల్ఐసి శేఖర్ పాల్గొన్నారు.

మండవల్లి: అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర జ్యోతి వెలిగించిన జ్ఞాన జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని సామాజిక కార్యకర్త భాస్కరరావు అన్నారు. మండవల్లి ప్రధాన సెంటర్‌లో జ్యోతిరావు పూలే 197వ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాగుల్లు అభిశాంది, కొండపల్లి రవి, కాకరపు వినోద్ కుమార్, వట్టిప్రోలు మహేష్, అలుగుల బాబి, దాకరపు సుహాన్ పాల్గొన్నారు.

చాట్రాయి: చిన్నంపేట గ్రామంలో ఉపాధి కూలీల ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము ఆనందం మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. సామాజిక చైతన్య వేదిక మండల కన్వీనర్ ఇవి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్: ఎంఎల్‌ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు కార్యాలయంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఎల్‌ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలిదిండి : మండలంలోని మట్టగుంటలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి టిడిపి నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయన ఆశయసాధనే టిడిపి లక్ష్యమని రాష్ట్ర టిడిపి బిసి సెల్ కార్యదర్శి అంగ్రాజు శ్రీనివాసరావు అన్నారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అంగ్రాజు అన్నారు. స్వచ్ఛ భారత్ మాజీ వైస్ ఛైర్మన్ సిఎల్.వెంకట్రావు, నాయకులు నాగిడి వీరబ్రహ్మాం, బళ్లరాజు, తిరుమాని గోపాల కృష్ణ పాల్గొన్నారు.

ఏలూరు : సామాజిక అణిచివేతకు గురవుతున్న మహిళలు చదువుకుంటేనే అభివృద్ధి చెందుతారని తెలిపిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అన్నారు. పవర్ పేటలోని అన్నే భవనంలో గురువారం పూలే 197వ జయంతి సందర్భంగా నివాళి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీ డైరెక్టర్ ఆనంద సాగర్, కో డైరెక్టర్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు పాటుపడిన జ్యోతిరావుపూలే అందరికీ ఆదర్శప్రాయుడని జిల్లా రెవెన్యూ అధికారి డి.పుష్ప మణి అన్నారు. గురువారం పూలే 197వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పుష్పామణి పూలమాల వేసి నివాళులర్పించారు.

టి.నరసాపురం : మండలంలోని బొర్రంపాలెం గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే 151వ జయంతిని ఉపాధి హామీ కూలీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామానికి చెందిన చల్లా వెంకట్రావు కూలీలకు సీతల పానీయాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా వెంకట్రావు, గుండె గణపతి, చల్లా రమేష్, చావ భాను పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఆగిరిపల్లి : ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రతి సంవత్సరం వేసవికాలంలో మానహక్కులకై పోరాడు సాధించు ఉద్యమసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యంకి సురేష్‌బాబు ఆధ్వర్యలో చలివేంద్రం ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయమని, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ లాం రాజశేఖర్ అన్నారు. గురువారం ఆగిరిపల్లిలో మనహక్కులకై పోరాడు - సాధించు ఉద్యమసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమం నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్త ఈదర సర్పంచి బి.రాజగోపాల్, లక్ష్మీ విక్టర్‌బాబు, డి.ఏసుపాదం, ఆగిరిపల్లి వైసిపి టౌన్ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'రాజ్యలక్ష్మి విజయానికి సహకరించాలి'

టి.నరసాపురం: పోలవరం నియోజకవర్గంలో వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మికి ప్రజలందరూ మద్దతుగా నిలిచి విజయానికి సహకరించాలని ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు అన్నారు. మండల కేంద్రమైన టి.నరసాపురం పంచాయతీలో గురువారం ఎంఎల్‌ఎ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మితో కలిసి బాలరాజు, గొర్రుముచ్చు గోపాల్ యాదవ్‌లు ఎన్నికల ప్రచారం నిర్వహించి సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొరుముచ్చు గోపాల్ యాదవ్, ఎంపిపి డి.లక్ష్మి, వైసిపి మండలం కన్వీనర్ శ్రీను రాజు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ద్వారకాతిరుమల: మండలంలోని గుల్లపాడు గ్రామానికి చెందిన మాతంగి సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని ద్వారాకతిరుమల టిడిపి మండల అధ్యక్షుడు లంక సత్యనారాయణ పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ముద్దరబోయినకు మద్దతు

ముసునూరు: స్వతంత్ర అభ్యర్థి ముద్దరబోయి వెంకటేశ్వరరావుకు టిడిపి, వైసిపి నాయకులు మద్దతు తెలిపారు. మీర్జాపురం గ్రామం దండుబోయిన ప్రసాద్, లవకుశలు, కట్టా శివ నాగరాజు కాటూరి నాగరాజు, కొలుసు వెంకటేశ్వరరావు, జక్కుల శివరాం ప్రసాద్, దిమ్మిటి కాసులు, గుండుబోయిన సత్యనారాయణ, ఎస్‌కె.మీరా సాహెబ్, ఎస్‌కె.అమీర్ బాష, పుట్టా గాంధీ, కొలుసు శ్రీను తదితురులు మద్దతు తెలిపారు.

జ్వరాలపై అవగాహన కలిగి ఉండాలి

వైద్య, ఆరోగ్య శాఖ అధికారి శర్మిష్ట

ప్రజాశక్తి - చింతలపూడి

ప్రతిఒక్కరూ జ్వరాలపై అవగాహన కలిగి ఉండాలని, జ్వరం వచ్చినట్లు అనిపిస్తే గ్రామంలోని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌లో రక్త పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శర్మిష్ట తెలిపారు. మండలంలోని రాఘవపురం పిహెచ్‌సి పరిధిలోని ఎర్రంపల్లి గ్రామంలో ఆమె సందర్శించి గ్రామంలోని డ్రెయినేజీ వ్యవస్థ శుభ్రపరచాలని, ఓవర్ హెడ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్వరాల నివారణ అవగాహన సదస్సుకు నాలుగు టీమ్‌లుగా ఏర్పడి ఫీవర్ సర్వే చేశారన్నారు. వడదెబ్బపై అవగాహన కల్పించి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఎస్‌ఒ డాక్టర్ జగన్మోహన్‌రావు, జిల్లా సర్వేవలెన్స్ అధికారి నరేంద్ర కృష్ణ, రాఘవపురం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కిరణ్ చైతన్య, చింతలపూడి సబ్ యూనిట్ అధికారి ఎన్ఎ.ప్రసాద్, సిహెచ్‌ఒ దీవెనమ్మ, హెచ్‌విజిఎఎల్ మరియమ్మ పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజ శ్రీ భీమవరం III అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో

A.S.No.26/2023

అప్పిలేటు : సమయమంతుల సత్యనారాయణ

రెస్పాండెంట్లు : ఎమ్.జె. కెల్విన్ & Others.

12వ రెస్పాండెంటు : పిడిగే జాన్ రత్న ప్రవీణ్, తండ్రి : లేటు సామ్యూల్ వర ప్రసాద్, క్రిస్టియన్ పేట, ఆకివీడు, ఆకివీడు మండలం, ప॥గో॥జిల్లా - BJCJC.

పై నెంబరు అప్పీలు గ్రంధంలో కోర్టు వారు 12వ రెస్పాండెంటుకు ఎన్నివర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కావాలని జాప్యం చేయుచున్నారు. కావున **26.04.2024 తేది ఉదయం 10 గం.లకు** పైకోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని లేక ప్లీడరు గారి ద్వారా గారి హాజరు కాగలరు లేని యెడల మీ పరోక్షమున పై అప్పిళ్ళు తీర్మానించబడును.

ఇట్లు

భీమవరం 11.04.2024 — సం/- పట్నాల శ్రీనివాస్, B.Com., B.L., అడ్వకేట్, భీమవరం, ప.గో.జిల్లా.

CHANGE OF NAME

I, GULIPALLI VENKATA SATYAM, S/o. GULIPALLI PENTAYYA, Resident of D.No. 3-120, Velamapeta, Saripalle Village, Ganapavaram Mandal, West Godavari District, AP 534198. I have changed my Name and Date of Birth. **VENKATA SATYANARAYANA GULLIPALLI** (Old Name), **10-08-1978** (Old Date of Birth) to **GULIPALLI VENKATA SATYAM** (New Name), **10-08-1975** (New Date of Birth). Hence after all my Documents and Correspondence will be continue with my New Name **GULIPALLI VENKATA SATYAM.**

మహారాజశ్రీ ఏలూరు 1వ అదనపు జిల్లా కోర్టు, ఏలూరు

E.P. No.751/2021 in A.R.C.No.160/2021

Between:

M/s. **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** తాడేపల్లిగూడెం ....D.H.R.

And

రుట్టల వి.ఎల్.నరసింహారావు మరియు ఇతరులు ...J.D.R's

ఇందుపై నెంబరు ఇ.పి. గ్రంధములో ఈ క్రింది షెడ్యూలు ఆస్థిని పై కోర్టులో వేలం వేయబడును. యావన్మంది పాటలో పాల్గొన వచ్చును. వేలం **ది.30-04-2024** వ తేదీన ఉదయం గం॥10.30॥లకు పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. పబ్లికేషన్ ద్వారా తెలియపర్చుడమైనది.

షెడ్యూలు

West Godavari District, Bhimadole Sub-Registry, Rallakunta Village, R.S.No.31, a plot an extent of 300.00 Sq.yds is biunded by **East:** Road 45'-0'' **South:** Puntha 60'-0'' **West:** Site of Smt.Tandra Rama Devi 45'-0'' **South:** Site of plot No.19 60'-0'' with all easementary rights over the schedule immovable property for ingress or egress

DHR Value : Rs.4,00,000/-

Amin Value : Rs.18,00,000/-

(1వ అదనపు జిల్లా కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.N.R. గోపాల్

అడ్వకేట్, ఏలూరు.

సెల్: 99498 85456

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

FDIA No. 1512/2023 in **O.S. No. 403/2014**

పిటిషనర్/వాదులు:

శిడగం సూర్యకాంతం, వగైరాలు

మరియు

రెస్పాండెంట్లు/ ప్రతివాదులు:

శిడగం అప్పారావు (లేటు), వగైరాలు

పై నెంబర్ ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో 5వ రెస్పాండెంట్, శ్రీ శిడగం శ్రీహరి, S/o. అప్పారావు, వయస్సు 46 సంవత్సరములు, పురుషుడు, R/o. D.No. 1-26, ఐస్ ఫ్యాక్టరీ ఎదురుగా, గాంధీనగర్, విస్సాకోడేరు గ్రామం, పాలకోడేరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, గారికి శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ 5వ రెస్పాండెంట్ తీసుకొనక త్రిప్పిపంపుతున్నందున శ్రీ కోర్టు వారి అనుమతితో ఈ ప్రకటన జారీ చేయడమైనది. 5వ రెస్పాండెంట్, **ది. 02-05-2024వ సంవత్సరము తేదీన ఉదయం 10.30 గంటలకు** స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు దావా గ్రంధమును నిర్ణయించెదరు.

మోపాటి బాల పరమేశ్వరరావు

భీమవరం — అడ్వకేటు, భీమవరం

ది.10-4-2024 — సెల్: 9397111787

IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TADEPALLIGUDEM

E.P.No.38/2023 IN **O.S.No.447/2021**

Between:

Tallamsetty Venkata Satya Someswara Rao ...*DHR*

AND

Kaigala Nagaraju ...*JDR*

To:

Kaigala Naga Raju, S/o Rama Krishna Mohana Rao, Plot No.13, Lakshmi Towers, Nallajerla Village, Nallajerla Mandalam. W.G.Dist.

Please take Notice that the DHR filed above Execution petition against the JDR i.e., you and you are avoiding to take notice even though you are residing in the same house and so the Honourable court ordered notice to you by way of paper publication. So, you are here by directed to appear before the Honourable court **at 10-30 A.M on 29-04-2024** to which date the above execution petition stands posted either in person or through an Advocate and file your objections if any failing which the execution petition will be decided in your absence.

K.MANI KUMAR,

Advocate for DHR, Tadepalligudem

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

FDIA No. 1513/2023 in **O.S. No. 403/2014**

పిటిషనర్/వాదులు:

శిడగం సూర్యకాంతం, వగైరాలు

మరియు

రెస్పాండెంట్లు/ ప్రతివాదులు:

శిడగం అప్పారావు (లేటు), వగైరాలు

పై నెంబర్ అడ్వకేట్ కమిషనర్ పిటిషన్‌లో 5వ రెస్పాండెంట్, శ్రీ శిడగం శ్రీహరి, S/o. అప్పారావు, వయస్సు 46 సంవత్సరములు, పురుషుడు, R/o. D.No. 1-26, ఐస్ ఫ్యాక్టరీ ఎదురుగా, గాంధీనగర్, విస్సాకోడేరు గ్రామం, పాలకోడేరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, గారికి శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ 5వ రెస్పాండెంట్ తీసుకొనక త్రిప్పిపంపుతున్నందున శ్రీ కోర్టు వారి అనుమతితో ఈ ప్రకటన జారీ చేయడమైనది. 5వ రెస్పాండెంట్, **ది. 02-05-2024వ సంవత్సరము తేదీన ఉదయం 10.30 గంటలకు** స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు దావా గ్రంధమును నిర్ణయించెదరు.

మోపాటి బాల పరమేశ్వరరావు

భీమవరం — అడ్వకేటు, భీమవరం

ది.10-4-2024 — సెల్: 9397111787

ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఒ.యస్. నెం. 149/2012

బిట్వీన్:

పువ్వల శివరామ్ **-వాది**

మరియు

పువ్వల వెంకటేశ్వరరావు (డైడ్) వగైరాలు **-ప్రతివాద్లు**

పై నెంబరు దావాలో 8 టు 11 ప్రతివాద్లు ప॥గో॥జిల్లా గణపవరం గ్రామ కాపురస్తులు (1) పువ్వల మనోహరమ్మ, భర్త: శ్రీనివాసరావు, (2) పువ్వల మురళీకృష్ణ, తండ్రి: శ్రీనివాసరావు, (3) పువ్వల సులోచన, తండ్రి: శ్రీనివాసరావు, (4) పువ్వల సునీత, తండ్రి: శ్రీనివాసరావు అనువారలను చనిపోయిన శ్రీనివాసరావు వారసులుగా చేర్పించి మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు అమలు జరిగించినను బుద్ధి పూర్వకముగా తీసుకొనక నిరాకరించుచున్నారు.

గాన, మీరు **ది. 22-04-2024 సం॥ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి మీ సంజాయిషీ తెలుపుకొన వలయును. అట్లు మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.ఆంజనేయరాజు, అడ్వకేటు

తాడేపల్లిగూడెం, సెల్: 9848018256



కృత్రిమ కాళ్లతో వికలాంగులు

వికలాంగులకు కృత్రిమ కాళ్లు అందజేత

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

దాతల వితరణతో వికలాంగులకు కృత్రిమ కాళ్లను అందజేయడం ఎంతో అభినందనీయమని కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ బి.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తోటపల్లిలో ఎలిజబెత్ పాంటన్ లెగసీ ఆఫ్ హోప్ - హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో ఐదుగురు వికలాంగులకు వల్లభనేని లక్ష్మీ కమల, లయన్ చలమలశెట్టి మనోజ్ కుమార్, కాటా శివనాగేంద్రమ్మల ఆర్థిక సహాయంతో అందజేసిన కృత్రిమ కాళ్లను ఆయన అందజేశారు. అనంతరం హీల్ పాఠశాలలో కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి.సులేఖ, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మీ, సిఇఒ కూరపాటి అజయ్‌కుమార్, కృత్రిమ అవయవకేంద్ర సిబ్బంది సన్నీ, వరకుమార్‌లు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న సతీష్‌రాజు

నారాయణపురం డిగ్రీ కాలేజీ అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురంలోని శ్రీఅరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి దరఖాస్తు చేసుకున్న సందర్భంగా వేగేశ్న సత్యనారాయణ రాజు, ఆయన కుమారుడు సతీష్ రాజు రూ.1.10 లక్షలు విరాళంగా ఇచ్చారు. విరాళాన్ని నారాయణపురంలోని సమత గేమ్స్ అండ్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డికి దాత సత్యనారాయణ రాజు అందజేశారు.

టిడిపిలోకి చేరికలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

వైసిపికి చెందిన పలువురు నాయకులు గురువారం టిడిపిలో చేరారు. మండలంలోని సింగరాయపాలెంలో టిడిపి నాయకులు కొడాలి వినోద్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వైసిపి నాయకులు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ కానుబోయిన లక్ష్మినాంచారయ్య, సింగరాయపాలెం మాజీ ఎంపిటిసి నీలపాల కోటయ్య, బెజవాడ రాధాకృష్ణ, సాయిల సురేష్‌లతో పాటు మరో 20 మంది కార్యకర్తలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరందరికీ కొడాలి వినోద్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

జనసేనలోకి చేరికలు

ప్రజాశక్తి - పోలవరం

పోలవర మండలంలో జనసేనలోకి వివిధ పార్టీలకు చెందిన వారు చేరారు. ఈ సందర్భంగా పోలవరం మండల జనసేన అధ్యక్షుడు గుణపర్తి చిన్ని అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ డిసిసిబి ఛైర్మన్ కరాటం రాంబాబు మాట్లాడుతూ మేము అధికారంలోకి వస్తే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కృషి చేస్తామని అన్నారు.

కౌలు రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కౌలు రైతుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, అందుకు వివిధ రాజకీయ పార్టీలు ఈ విషయాన్ని వారి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఏలూరు పవర్ పేట అన్నే భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ సంక్షోభం ఫలితంగా కౌలురైతులు నష్టాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు భరోసా వంటి పథకాలు, పంట రుణాలు, నష్టపరిహారాలు కౌలు రైతులకు అందడం లేదన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించమని వీరికి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అమలు చేసేది లేదని ప్రకటించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గతంలో ఉన్న కౌలు రైతుల చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టాన్ని తీసుకువచ్చి, కౌలు రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. కష్టపడి పండించిన పంటను సైతం అమ్ముకునే హక్కును కౌలు రైతులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం ఏర్పడే ఏ ప్రభుత్వమైనా కౌలు రైతుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి కౌలు రైతులకు అనుకూలమైన చట్టాన్ని తీసుకొచ్చి వారిని ఆదుకోవాలని కోరారు. రైతు భరోసా, పంట రుణాలు, నష్టపరిహారాలు వంటి పథకాలు వాస్తవ సాగుదారులకే అమలు చేయాలని కోరారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు సరిపడా గోనెసంచులు అందుబాటులో ఉంచాలని, ధాన్యం రవాణాకు తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కోకన్వీనర్ వెజ్జు శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

నేడు పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు ఒకటవ పట్టణంలోని కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో వార్షిక మరమత్తుల నిమిత్తం ఈనెల 12వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపు చేయబడునని ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జెపిబి.నటరాజన్ తెలిపారు. ఈ సమయంలో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం, అంబికా సెంటర్, న్యూ మార్కెట్ ఏరియా, తుర్పువీధి, మెయిన్ బజార్, టీచర్ కాలనీ, వెన్నవల్లి వారి పేట, నవాబ్ పేట, సత్యనారాయణ పేట, భావిశెట్టివారి పేట, లంబాడి పేట, బెనర్జిపేట, కెనాల్ రోడ్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునన్నారు. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

ఏలూరు మండలంలోని నార్త్ - ఏలూరు సెక్షన్ పరిధిలో ఉన్న 33 కేవీ అశోక్ నగర్ ఫీడర్ మరమ్మతు చేయుటకు ఈనెల 12వ తేదీ ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్, ఏలూరు జెపిబి నటరాజన్ తెలిపారు. అశోక్ నగర్ స్టేషన్ పరిధిలోని ఆర్ఆర్ పేట, 4 గుళ్ల సెంటర్, పానుగంటి వారి వీధి, అతిథి హోటల్ రోడ్ శంకమటం, విజయ విహార్ సెంటర్, అమీనపేట, అశోక్ నగర్, పత్తేబాద్, మోతేవరితోట, దాసరి ఎర్రయ్యవీధి, నరసింహారావు పేట, పవర్ పేట, పోలీస్ క్వార్టర్స్, రంగూన్ మేడ రోడ్ ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునన్నారు. కావున వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా కోరారు.

భీమడోలు: మండల పరిధిలోని వివిధ విద్యుత్ ఉపకేంద్రాల్లో మరమ్మతు పనుల కోసం ఈనెల 12వ తేదీన విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో, ఏలూరు ఆపరేషన్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జెపిబి నటరాజన్ తెలిపారు. దీనిలో భాగంగా సూరప్పగూడెం, పూళ్ళ, ఆగడాలలంకలో 33/11 కేవీ సామర్థ్యం గల విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో వివిధ విద్యుత్ ఫీడర్ల ద్వారా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం చేపడతామన్నారు. ఇదేవిధంగా సూరప్పగూడెం విద్యుత్ ఉప కేంద్రంలో 33 కేవీ సామర్థ్యం గల నూతన విసిబి ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ నేపథ్యంలో మండల వ్యాప్తంగా దాదాపుగా అన్ని గ్రామాలలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకోవాలని, ట్రాన్స్ కోకు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజ్ఞప్తి చేశారు.

కొయ్యలగూడెం: కొయ్యలగూడెం గ్రామ పరిధిలో 33 కేవీ ఫీడర్ మరమత్తులు, ట్రీ కట్టింగ్ చేయుటకు ఈనెల 12వ తేదీ శుక్రవారం జంగారెడ్డిగూడెం విద్యుత్ ఇఇ ఆదేశాల మేరకు కొయ్యలగూడెం, బోడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఇఇ రాధాకృష్ణ తెలిపారు.

కామవరపుకోట: 33/11 కేవీ ఫీడర్ జీలకర్ర గూడెం సబ్ స్టేషన్‌లో వార్షిక మరమత్తులు, లైన్ పక్కన ఉన్న చెట్లను తొలిగించుటకు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా జంగారెడ్డిగూడెం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రాధాకృష్ణ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

'దళిత యువకుడిపై దాడికి కారకులను అరెస్టు చేయాలి'

బుట్టాయగూడెం: మండలంలోని ముప్పినవారిగూడెం గ్రామానికి చెందిన దళిత యువకుడు నీలం సుధాకర్‌పై అదే గ్రామానికి చెందిన ఆంద్రు వెంకటరత్నం ఈనెల పదో తేదీన కులం పేరుతో దూషించి దాడి చేశారు. ఈ దాడిలో గాయాలపాలై బుట్టాయగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుధాకర్‌ను కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులని వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ముప్పినవారిగూడెం గ్రామానికి చెందిన ఆంద్రు వెంకటరత్నం అనే కమ్మ కులానికి చెందిన అతను తనపై కర్రతో కొట్టి చేత్తో పిడుగులు గుద్దాడని, కాలుతో తన్నాడని సుధాకర్ చెప్పాడు. గొడవకి కారణం అదే గ్రామానికి చెందిన గంపల రమేష్ అనే దళిత యువకుడికి మధ్యవర్తిగా ఉండి పొగాకు బ్యారన్ ఇప్పించడం జరిగింది. రత్నం దగ్గర డబ్బులు మొత్తం ముట్టినాక దళిత కుర్రాన్ని ఇబ్బంది పెడుతూ, గొడవకు దిగుతూ దాడి చేశారని తెలిపారు. దళిత యువకుడిపై దాడి చేసిన ఆంద్రు వెంకట రత్నంని వెంటనే అరెస్ట్ చేయాలని, అతనిపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫ్రాన్సిస్ తెలిపారు.

'ఇండియా వేదిక గెలుపు.. దేశాభివృద్ధికి మలుపు'

కైకలూరు: రాష్ట్రంలో ఇండియా వేదిక అభ్యర్థుల గెలుపు దేశానికి, రాష్ట్రానికి అభివృద్ధికి మలుపు అవుతుందని సిపిఐ నేతలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దేవపూడిలో సిపిఐ సీనియర్ నేత ఉల్లంకి నాంచారయ్య నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి బొడ్డు నోబుల్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏలూరు పార్లమెంటులో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. బొడ్డు నోబుల్ మంచి వ్యక్తి అని, విద్యావంతుడు, వినయశీలి, అలానే ప్రజలకు సేవ చేసే వ్యక్తిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎన్‌డివి.ప్రసాద్, ఆర్‌సిపి.రెడ్డి, మురళీకృష్ణ రెడ్డి, మహంకాళీరావు, కాంగ్రెస్ నాయకులు కురెళ్ల ఇస్సాకు, సైమన్ రాజు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

గ్యాస్ ప్రమాదంలో రెండు తాటాకిళ్లు దగ్ధం

ప్రజాశక్తి - పోడూరు

మండలంలోని కవిటం గ్రామ పంచాయతీ పరిధిలోని పాటిమీద గురువారం ఉదయం వంట గ్యాస్ లీకై ఉడుం బాలకృష్ణ, ఉడుం కోటేశ్వరరావు ఇల్లు దగ్ధం అయ్యింది. వీరి ఇంటిని అనుకుని ఉన్న మారమూడి రత్నమ్మ, మారముడి శ్రీనులకు సంబంధించిన తాటాకు ఇల్లు కుడా పూర్తిగా దగ్ధం అయ్యింది. ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం దాదాపు రూ.3 లక్షల వరకు ఉండవచ్చని తహశీల్దార్ బివివి మురళీకృష్ణ, ఆర్ఐ కందుల రాంబాబు, విఆర్ఒ అరటి కట్ల వీరాంజనేయులు తెలిపారు. తక్షణ సాయంగా నాలుగు కుటుంబాలకు 10 కేజీల చొప్పున రేషన్ బియ్యం ఇవ్వడం జరిగింది. ఫైర్ సర్టిఫికెట్ వచ్చిన వెంటనే ప్రభుత్వం తరుపున రావలసిన ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

ట్రాన్స్ ఫార్మర్లల్లో కాపర్ వైరు చోరీపై కేసు

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని శింగారాయిపాలెంలో నాలుగు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లల్లో కాపర్ వైరు చోరీ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.జయకుమార్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శింగరాయిపాలెం గ్రామానికి చెందిన నలుగురు రైతులకు సంబంధించిన పొలాల్లో ఉన్న నాలుగు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పగులగొట్టి సుమారు రూ.20 వేల విలువ కలిగిన కాపర్ వైరును గుర్తు తెలియని దొంగలు అపహరించారని బొర్రంపాలెం విద్యుత్ ఎఇ జి.రాజేష్ ఫిర్యాదు చేయగా ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎఎస్ఐ తెలిపారు.

పోలీసులను ఆశ్రయించిన నవ దంపతులు

ప్రజాశక్తి - ముసునూరు

రక్షణ కోసం ముసునూరు పోలీసులను నూతన దంపతులు ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే ముసునూరు మండలం వేల్పుచర్ల గ్రామానికి చెందిన టి.రాధాకృష్ణ, జిల్లా పెదపాడు మండలం కేఆర్ పాలెం గ్రామానికి చెందిన ఎన్.నవ్య ఏలూరు పట్టణ కేంద్రంలో సోషల్ మ్యారేజ్ సంస్థ వారి ఆధ్వర్యంలో పెళ్లి చేసుకుని మేజర్లమైన తమకు ఎటువంటి ఆపద లేకుండా, న్యాయం కోసం, రక్షణ కోసం పోలీసుల్ని ఆశ్రయించినట్లు వారు తెలిపారు.

నాటుసారా తయారీ కేంద్రంపై దాడులు

ప్రజాశక్తి - టి.నరసాపురం

నాటుసారా తయారీ కేంద్రంపై దాడిచేసి 1500 బెల్లపు ఊట ధ్వంసం చేసినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కె.జనార్ధన్ నాయుడు గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బంధంచర్ల గ్రామంలో నాటుసారా తయారు చేస్తున్నారనే సమాచారంతో దాడులు నిర్వహించి 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని 1500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, సారా తయారీకి ఉపయోగించే ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకుట్లుగా ఎస్ఐ సునిల్ కుమార్ తెలిపారు.

జీలుగుమిల్లి: మండలంలోని బొత్తప్పగూడెం గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న నాటుసారా తయారీ స్థావరంపై గురువారం ఎస్ఐ వి.చంద్ర శేఖర్ అధ్వర్యంలో దాడులు చేశారు. ఈ దాడులలో 100 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని 2 వేల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా గ్రామానికి చెందిన కరక లక్ష్మణరావును అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వైసిపి అరాచక పాలనకు చరమగీతం

టిడిపి అభ్యర్థి బడేటి చంటి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ప్రజా చైతన్యంతో వైసిపి అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు టిడిపి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోందని, రానున్న రోజుల్లో ప్రజా ఆశీర్వాదంతో టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరనుందని టిడిపి ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బడేటి చంటి అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో టిడిపి నిర్వహిస్తున్న ప్రజా సంకల్పయాత్ర కార్యక్రమం లక్ష్యసాధన దిశగా కొనసాగుతోందని అన్నారు. ఇందులో భాగంగా స్థానిక 32వ డివిజన్ అమీనాపేట కోదండ రామాలయం వద్ద నుంచి గురువారం నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి బడేటి చంటి, మాజీ ఊడ ఛైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరి బలరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ ప్రజలను నేరుగా కలుసుకుని, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నాం అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేసి, ఆయా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు

ఇప్పటివరకు రూ.12.92 కోట్ల విలువైన నగదు, బంగారం, వెండి, మద్యం స్వాధీనం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రసన్నవెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీల్లో రూ.50 వేల కంటే ఎక్కువ నగదు లభిస్తే వెంటనే సీజ్ చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్నవెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నగదు ఎన్నికలకు సంబంధించినదని తేలితే వెంటనే సీజ్ చేసి కేసు నమోదు చేయాలని, ఎన్నికలతో సంబంధం లేకపోతే జిల్లా గ్రీవెన్స్ కమిటీకి నివేదించాలని చెప్పారు. స్వాధీనం చేసుకున్న నగదు లేదా వస్తువుల వివరాలను నమోదు చేసి, వాటి యాజమానికి తప్పనిసరిగా రశీదు ఇవ్వాలన్నారు. సీజ్ చేసుకున్న నగదు లేదా వస్తువుల వివరాలను ఇఎస్ఎంఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఎఫ్ఎస్‌టి, పోలిస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా చేబట్టిన సీజర్ మేనేజ్‌మెంట్ ప్రక్రియ ద్వారా ఎన్నికలు కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ జిల్లావ్యాప్తంగా మొత్తంగా రూ.12.92 కోట్ల విలువైన నగదు, బంగారం, మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేశామన్నారు. ఇందులో రూ.162.97 లక్షలు నగదు కాగా, రూ.10.17 కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, రూ.106.49 లక్షల విలువైన 35,229 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రచార అనుమతుల కోసం సువిధ /ఎన్ కోర్ ద్వారా అందిన అభ్యర్థనల్లో ఇప్పటివరకు 796 అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. ఎన్నికల ప్రచార అనుమతుల కోసం సువిధ ద్వారా బుధవారం రాత్రి వరకు 1145 అభ్యర్థనలు రాగా వాటిలో ఇప్పటివరకు 796 అనుమతులు జారీ చేయగా మరో 34 పరిశీలనలో ఉన్నాయన్నారు. సరైన రీతిలో దరఖాస్తు చేయని 315 తిరస్కరించినట్లు చెప్పారు. సి-విజిల్ ద్వారా 291 ఫిర్యాదులు అందగా వాటిలో 190 పరిష్కరించామన్నారు. మరో 101 ఎన్నికలకు సంబంధం లేని ఫిర్యాదులు తిరస్కరించినట్లు తెలిపారు. మీడియాలో ఎన్నికల ఉల్లంఘనలకు వచ్చిన 85 ఫిర్యాదులు పరిష్కరించామన్నారు.

కేంద్ర సాయుధ బలగాల కవాతు

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - పోలవరం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి ఆదేశాల మేరకు పోలవరం సబ్ డివిజన్ డిఎస్‌పి ఎస్.సురేష్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో పోలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రగడపల్లి, పోలవరం, పైడిపాక గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో గరువారం కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఓటర్లకు ధైర్యం కలిగించడానికి, వారిని చైతన్య వంతులను చేసేందుకు పోలవరం పోలీసులు ఈ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం సిఐ మధుబాబు, ఎస్ఐ ఎస్ఎస్.పవన్‌కుమార్, సిబ్బంది, సిఐఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

ఎన్నికలప్పుడు మాత్రమే మేం గుర్తొస్తామా

ప్రచారంలో ఎంఎల్ఎ బాలరాజును నిలదీసిన కృష్ణాపురం గ్రామస్తులు

ప్రజాశక్తి - టి.నరసాపురం


ఎంఎల్ఎ బాలరాజును నిలదీస్తున్న గ్రామస్తులు

మండలంలోని కృష్ణాపురంలో గురువారం వైసిపి ఎన్నికల ప్రచారాన్ని గ్రామస్తులు అడ్డుకుని ఎంఎల్ఎ తెల్లం బాలరాజును నిలదీశారు. ఎన్నికలప్పుడు మాత్రమే మేము గుర్తుకొస్తామా బాలరాజును నిలదీసి ఎంఎల్ఎ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఇక్కడ టిడిపి వార్డు మెంబరు భూక్యా గౌతమి ప్రాతినిధ్యం వహించడం వల్ల వివక్ష చూపి అభివృద్ధి చేయడం లేదని ధ్వజమెత్తారు. 60 గృహాలు ఉన్న కృష్ణాపురం గ్రామంలో తాగునీరు, డ్రెయినేజీ వ్యవస్థ లేదని, విద్యుత్ సౌకర్యం, సీసీ రోడ్లు లేక గత ఐదేళ్లగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. పలు సమస్యలపై స్పందనలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎల్ఎ బాలరాజు వాహనం దిగి ఎన్నికల తరువాత కృష్ణాపురం గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.

ఎన్నికల బరిలో బండారు మాధవనాయుడు?

ఇంకా వీడని ఉత్కంఠ

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం మాజీ ఎంఎల్ఎ బండారు మాధవనాయుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై ఇంకా సందిగ్ధత వీడలేదు. ఆయనను పోటీ చేయాలని ఆయన అనుచరులు తీవ్ర పట్టు పడుతున్నారు. బుధవారం సాయంత్రం మాధవనాయుడు సమక్షంలో సమావేశం నిర్వహించారు. బండారు మాధవనాయుడు ఎన్నికల బరిలో ఉండాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. భారీస్థాయిలో సమావేశం నిర్వహించి ప్రజల కోరుతున్నట్లు బండారు అనుచరులు తెలిపారు. నాలుగు రోజుల్లో నియోజకవర్గస్థాయిలో భారీ స్థాయిలో సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ఇప్పటికే పొత్తులో భాగంగా నరసాపురం ఎంఎల్ఎ సీటు జనసేనకు కేటాయించారు. జనసేన అభ్యర్థిగా బొమ్మిడి నాయకర్ పోటీలో ఉన్నారు. వైసిపి నుంచి సిట్టింగ్ ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు పోటీలో ఉన్నారు. నరసాపురం టిడిపి రెబల్ ఎంఎల్ఎ అభ్యర్థిగా మాధవనాయుడు పోటీలో ఉంటారా, ఉండరా అనేది కొన్నిరోజుల్లో తెలియనుంది.

అభివృద్ధి, అవినీతిపై బహిరంగ చర్చకు కారుమూరి సిద్ధమా

మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ

ప్రజాశక్తి - తణుకు రూరల్

తణుకు నియోజకవర్గంలో అభివృద్ధిపై, అవినీతిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని, మీరు సిద్ధమా అని మాజీ ఎంఎల్ఎ, టిడిపి తణుకు ఎంఎల్ఎ అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ప్రజాగళం సభ విజయవంతం కావడంతో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడంలేదన్నారు. తణుకు నరేంద్రసెంటర్‌లో బహిరంగ చర్చకు తాము సిద్ధమని, సమయం, తేదీ కారుమూరి చెప్పితే తామంతా వస్తామని చెప్పారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆరిమిల్లి మాట్లాడారు. తణుకు చరిత్రలో ఒక చారిత్రక ఘట్టంగా ఈ సభ నిలిచిపోతుందన్నారు. ప్రజాగళం సభ విజయవంతం కావడంతో మంత్రి కారుమూరికి కళ్లు బైర్లు కమ్మాయన్నారు. అందుకే చంద్రబాబుపై, పవన్‌కళ్యాణ్‌పై చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. తణుకులో ఎంతో అభివృద్ధి చేశానని కారుమూరి చెబుతున్న మాటల్లో నిజం లేదన్నారు. ఆయన చేసింది అవినీతి మాత్రమేనన్నారు. తణుకు నరేంద్ర సెంటర్‌లో బహిరంగ చర్చ పెట్టుకుందామని, సమయం తేదీ వెల్లడించాలని అన్నారు. ప్రజల ముందే అన్ని విషయాలు బహిరంగంగా మాట్లాడుకుందామన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి వెంకటసుధాకర్, పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, అత్తిలి మండలాధ్యక్షులు అనాలా ఆదినారాయణ, ఇరగవరం మండలాధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, జనసేన మండలాధ్యక్షులు చిక్కాల వేణు, అత్తిలి మండలా దాసం ప్రసాద్, ఇరగవరం మండలాధ్యక్షులు ఆకేటి కాశి, ఎఎంసి మాజీ ఛైర్మన్ పోలిశెట్టి చంటి, ఆళ్లి సత్యనారాయణ, కడియాల సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రముఖుల పుట్టిల్లు.. పాలకొల్లు

1951లో ఏర్పడిన పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం కళాకారులకు నిలయంగా, రాజకీయ వేత్తలకు వేదికగా, పంచారామాల్లో ప్రసిద్ధ క్షేత్రంగా ఉంది. గతంలో ఇక్కడకు సమీపంలో జిన్నూరుకు చెందిన అల్లూరి సత్యనారాయణ రాజు ఎఐసిసి అధ్యక్షులుగా పని చేశారు. వితరణశీలి అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి స్వాతంత్ర సమరయోధులుగా రెండు సార్లు పాలకొల్లు నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎగా విజయం సాధించారు. అమరజీవి అల్లూరి సత్యనారాయణ సిపిఐ నుంచి ప్రాతినిధ్యం వహించి కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం సాగించారు. స్వాతంత్రోద్యమ పోరాటంలో కాంగ్రెస్ నేతలతో పాటు కమ్యూనిస్టులకు నియోజకవర్గం నిలయంగా ఉండేది.

చేగొండి హరిరామ జోగయ్య, దాసరి నారాయణరావు పాలకొల్లు వారే..

ప్రజాశక్తి - పాలకొల్లు

2008లో పిఆర్‌సి ఆవిర్భవించాక మెగాస్టార్ చిరంజీవి పాలకొల్లు నియోజకవర్గం నుంచి పోటీచేసి బంగారు ఉషారాణి చేతిలో ఓడిపోవడం సంచలనం కలిగింది. దర్శకరత్న దాసరి నారాయణరావు పుట్టినగడ్డ అయిన పాలకొల్లు పేరు ప్రఖ్యాతలను విశ్వవ్యాప్తం చేశారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా ఆయన రారాజుగా నిలిచారు. పలుమార్లు రాష్ట్రంలో కాంగ్రెస్ విజయానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేశారు. రెండు సార్లు రాజ్యసభ సభ్యులుగా నియమితులై కేంద్ర మంత్రివర్గంలో కూడా పనిచేశారు. రాష్ట్ర రాజకీయాల్లో పలుమార్లు సంచలనం రేపిన చేగొండి హరిరామ జోగయ్యది పాలకొల్లు సొంత నియోజకవర్గం దొడ్డిపట్ల గ్రామం. అయితే ఆయన నరసాపురం నుంచి రెండు సార్లు టిడిపి అభ్యర్థిగా గెలిచి రాష్ట్ర హోంమంత్రిగా పని చేశారు. పిసిసి అధ్యక్ష స్థానాన్ని కొద్దిలో కోల్పోయారు. నేటికీ కాపు సంక్షేమ సేన పేరుతో రాష్ట్ర రాజకీయాల్లో సంచలన వార్తలకు నిలయంగా ఉన్నారు.

గతంలో పాలకొల్లు నియోజకవర్గంలో వీరవాసరం మండలం ఉండేది. యలమంచిలి, ఆచంట మండలంలోని కొన్ని గ్రామాలు నరసాపురం నియోజకవర్గంలో ఉండేవి. అయితే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత వీరవాసరం మండలం భీమవరంలో, యలమంచిలి మండలం పూర్తిగా పాలకొల్లు నియోజకవర్గంలో ఉంది.

1955లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వాతంత్ర సమరయోధులు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి (కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థి లక్ష్మీనరసరాజుపై 1450 స్వల్ప ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1,962లో అద్దేపల్లి సత్యనారాయణమూర్తి (కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థి పోలిశెట్టి శేషావతారంపై 3,332 ఓట్ల స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. 1967లో సిపిఐ (ఎం) అభ్యర్థి పోలిశెట్టి శేషావతారం 7,256 మెజార్టీతో విజయం సాధించారు. 1972లో చేగొండి హరరామ జోగయ్య (కాంగ్రెస్) 15,088 కోట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1978లో జరిగిన ఎన్నికల్లో వర్ధినీడి సత్యనారాయణ (కాంగ్రెస్), చోడిశెట్టి సూర్యారావు రెడ్డి (కాంగ్రెస్)పై 13,063 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. టిడిపి ఆవిర్భావం తర్వాత 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అల్లు వెంకట సత్యనారాయణ 26,075 మెజార్టీతో వర్ధినీడి సత్యనారాయణ (కాంగ్రెస్)పై ఘన విజయం సాధించారు. 1985లో జరిగిన ఎన్నికల్లో అల్లు వెంకట సత్యనారాయణ (టిడిపి) వర్ధినీడి సత్యనారాయణపై 20,574 మెజార్టీతో విజయం సాధించారు. 1989లో జరిగిన ఎన్నికల్లో చేగొండి హరిరామ జోగయ్య (కాంగ్రెస్) అల్లు వెంకట సత్యనారాయణ (టిడిపి) పై 1394 స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. 1994లో జరిగిన ఎన్నికల్లో అల్లు వెంకట సత్యనారాయణ (టిడిపి), చేగొండి హరిరామ జోగయ్యపై 14,400 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1999 అసెంబ్లీ ఎన్నికల్లో అల్లు వెంకట సత్యనారాయణ (టిడిపి) మెంటే పద్మనాభం (కాంగ్రెస్)పై 11,420 మెజార్టీతో విజయం సాధించారు. 2004లో జరిగిన ఎన్నికల్లో డాక్టర్ బాబ్జి (టిడిపి) గుణ్ణం నాగబాబు (కాంగ్రెస్)పై 12,000 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బంగారు ఉషారాణి (కాంగ్రెస్) మెగాస్టార్ చిరంజీవి (పిఆర్‌పి)పై 5,446 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిమ్మల రామానాయుడు (టిడిపి) మేకా శేషు బాబు (వైసిపి)పై 6,383 మెజార్టీతో విజయం సాధించారు. డాక్టర్ బాబి ఓటమి పాలయ్యాయి.

పాలకొల్లులో పెదగోపురం


హరిరామ జోగయ్య


దాసరి నారాయణరావు

బంగారు ఉషారాణి

2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు (టిడిపి) డాక్టర్ బాబ్జి (వైసిపి)పై 16,809 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. నిమ్మలకు 67,549 ఓట్లు పోల్ కాగా బాబ్జీకి 49,740 ఓట్లు, గుణ్ణం నాగబాబు (జనసేన)కు 32,984 ఓట్లు పోల్ అయ్యాయి. ఈసారి 2 పార్టీల మధ్య డైరెక్ట్ ఫైట్‌లో విజయంపై ఎవరి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం హోరాహోరీ..

గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి, వైసిపి, జనసేన మధ్య త్రిముఖ పోటీ జరగ్గా, ఈసారి వైసిపి టిడిపి కూటములతో డైరెక్ట్ ఫైట్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎవరికి వారు విజయం కోసం గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. టిడిపి నుంచి తిరిగి నిమ్మల రామానాయుడు రంగంలో ఉండగా, వైసిపి నుంచి గుడాల గోపి రంగంలో ఉన్నారు. టిడిపి తరపున ఆయన సతీమణి కూడా ప్రచారం చేస్తుండగా వైసిపి తరపున గోపి సతీమణి, కుమారుడు ప్రచారం చేస్తున్నారు. ఈసారి రాష్ట్రంలో జగన్ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తమకు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈసారి పాలకొల్లులో విజయం సాధిస్తామని వైసిపి నేతలు చెబుతున్నారు. జగన్ కూడా రాష్ట్రంలో 175కు 175 స్థానాల్లో విజయం సాధించి తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. పాలకొల్లులో వైసిపి ఘనవిజయం సాధిస్తే రాష్ట్రంలో జగన్ విజయం సాధిస్తారని వైసిపి నేతలు చెబుతున్నారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా జగన్ గాలివీచి 151 స్థానాల్లో వైసిపి ఘన విజయం సాధించినా, పాలకొల్లులో 17,804 ఓట్ల మెజార్టీటీతో నిమ్మల ఘన విజయం సాధించారని, ఈ సారి జగన్ ప్రభుత్వం పట్ల ఉద్యోగులు, రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు మద్యం ప్రియులు, వ్యాపారులు, మహిళలు జగన్‌కు వ్యతిరేకంగా ఓటు వేస్తారని టిడిపి ధీమాతో ఉంది. ఈసారి పాలకొల్లులో రాష్ట్రంలోనే భారీ మెజార్టీ వస్తుందని టిడిపి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఈసారి ఎంఎల్ఎ రామానాయుడుకు మంత్రివర్గంలో కీలక స్థానం లభిస్తుందని తద్వారా పాలకొల్లు మరింత అభివృద్ధి సాధిస్తుందని టిడిపి నేతలు చెబుతున్నారు. అయితే ఈసారి నియోజకవర్గం ఎజెండా లేకుండా ఇరుపార్టీలు ప్రచారం చేయడం కొసమెరుపు.

పాలకొల్లు నియోజకవర్గంలో 1,93,379 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 95,079 మంది పురుషులు కాగా, 98,293 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఏడుగురు జెండర్ ఓటర్లు ఉన్నారు. మే 13న పోలింగ్ జరగనుంది. జూన్ 2న వచ్చే ఫలితాల్లో విజయం ఎవరిని వరిస్తుందో వేసిచూడాలి.

మన్సిపల్ కార్యాలయం

మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి గోపాలకృష్ణంరాజు

ప్రజాశక్తి - ఉండి

మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు అన్నారు. మండలంలోని చెరుకువాడలో పార్టీ మండలాధ్యక్షులు వారాడ కొండలరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే మహిళలకు సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఇందుకు మంచి ఉదాహరణ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ప్రతి మహిళ ఖాతాలో సుమారు రూ.లక్ష వరకు నగదు జమ చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తామన్నారు. అనంతరం గ్రామంలోని మసీదుకు వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సోడదాసి గంగయ్య, మైనారిటీ సెల్ మండలాధ్యక్షులు షేక్ బాషా, నాయకులు బొర్రా పార్ధు పాల్గొన్నారు.

నరసాపురం :కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే నిరుద్యోగ సమస్య తీరుతుందని ఆ పార్టీ నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి కానూరి ఉదయభాస్కరకృష్ణప్రసాద్(బుజ్జి) అన్నారు. పట్టణంలోని గాంధీబజార్, మెయిన్ రోడ్డులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కౌరు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు, పొగాకు నారాయణరావు, తెలగంశెట్టి సత్యనారాయణ, బూడిద జోగేశ్వరరావులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం బుజ్జి మాట్లాడుతూ బిజెపి పూర్తి చేయని పోలవరం ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ పూర్తి చేస్తుందన్నారు. వృద్ధులకు పెన్షన్ రూ.ఐదు వేలు అందిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లెపూడి శ్రీనివాస్, గుబ్బల కృష్ణారావు, సోడదాసి శ్రీధర్, మోకా ధనుంజయ, సల్మాన్, హరి పాల్గొన్నారు.

ఏడాదికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఉచితం

పాలకొల్లు : టిడిపి కూటమి ప్రభుత్వంలో మహిళలకు వంటింటి కష్టాలు లేకుండా ఉండేందుకు ఏడాదికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించనున్నట్లు ఎంఎల్ఎ సతీమణి నిమ్మల సూర్యకుమారి తెలిపారు. ఆమె టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో కలిసి గురువారం పాలకొల్లు 12వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి పాలకొల్లు ఎంఎల్ఎ అభ్యర్థి నిమ్మల రామానాయుడను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం అధికారంలోకొచ్చిన వెంటనే టిడ్కో గృహాలను ఎటువంటి రుణభారం లేకుండా ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. ఈ ప్రచారంలో 12వ వార్డు అధ్యక్షుడు నాగబాబు, ఉపాధ్యక్షుడు రాంప్రసాద్, కార్యదర్శి వీరా రామకృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు జివి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కర్నేన రోజారమణి, జనసేన పట్టణ అధ్యక్షులు సిడగం సూరి, పట్టణ కార్యదర్శి కొమ్ముల దినేష్ పాల్గొన్నారు.

మూడోసారి అవకాశం ఇవ్వండి : శివ రామరాజు

ప్రజాశక్తి - ఆకివీడు

మండలంలోని పలు ప్రాంతాల్లో ఉండి మాజీ ఎంఎల్ఎ, టిడిపి రెబల్ స్వతంత్ర అభ్యర్థి శివరామరాజు గురువారం పర్యటించారు. రంజాన్ సందర్భంగా ముందుగా స్థానిక రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్న అన్వరీ మసీదుకి వెళ్లి అక్కడ పలువురిని కలిసి మాట్లాడారు. అక్కడ నుంచి స్థానిక మెయిన్ రోడ్డు గుండా అజ్జమూరు, కుప్పనపూడి, తాళ్లకోడు, కొత్త కాలనీల్లో పర్యటించారు. అనంతరం అయిభీమవరం, మందపాడు, చెరుకుమిల్లిలో ప్రచారం చేశారు.

మళ్లీ అధికారంలోకొచ్చేది వైసిపి ప్రభుత్వమే

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - నరసాపురం

మళ్లీ వైసిపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని చీఫ్ విప్, ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని చామకూరిపాలెం పంచాయతీ కొండవీటి కొడప గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజ ఆశీర్వాద ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీలకతీతంగా వైసిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమాని నాగరాజు, బొక్కా రాధాకృష్ణ, గుబ్బల రాధాకృష్ణ, దొంగ మురళీకృష్ణ, ఉంగరాల రమేష్ పాల్గొన్నారు.

తన తండ్రిని మరోసారి గెలిపించాలని, మరింత అభివృద్ధి చేస్తారని వైసిపి నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు తనయుడు శ్రీకృష్ణంరాజు అన్నారు. మండలంలోని మల్లవరం లంక గ్రామంలో ప్రసాదరాజు తనయుడు శ్రీకృష్ణంరాజు ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. పట్టణంలోని 27వ వార్డులో ముదునూరి ప్రసాదరాజు సతీమణి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

ఎంఎల్ఎ మేకా వెంకటప్రతాప్ అప్పారావు ప్రచారం

చాట్రాయి :మండలంలోని జనార్ధనవరం, ఆరుగొలను పేట గ్రామాల్లో వైసిపి నూజివీడు ఎంఎల్ఎ అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన రహదారులలో ర్యాలీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సిఎం మళ్లీ జగన్‌ను గెలిపించుకోవాలన్నారు. వైసిపిని అధికారంలోకి తీసుకురావాలని, లేకపోతే పేద ప్రజలకు నవరత్నాల పథకాలు ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అమలు జరగవన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ ఛైర్మన్ రాఘవరెడ్డి, వైస్ ఎంపిపి పుచ్చకాయల సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచి పామర్తి ఝాన్సీరాణి, ఎంపిటిసి సభ్యులు సభ్యులు పోతిరెడ్డిపల్లి కృష్ణ, మాజీ సర్పంచి పామర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'ఉండి వైసిపి జెండా ఎగరేస్తాం'

ఉండి : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కంచుకోట ఉండిలో పాగా వేయడం ఖాయమని వైసిపి ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండలాధ్యక్షులు పెన్మెత్స ఆంజనేయరాజు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బైక్ ర్యాలీలో పివిఎల్‌తో పాటు వైసిపి నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, టిటిడి బోర్డు మాజీ సభ్యులు గోకరాజు రామరాజు పాల్గొని మాట్లాడారు. ఉండి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి ఎవరో తెలియని గందరగోళ పరిస్థితుల్లో తెలుగు తమ్ముళ్లున్నారని విమర్శించారు. ఎట్టి పరిస్థితుల్లో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించి టిడిపి కంచుకోటలో వైసిపి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీహరి నారాయణరాజు, ఎఎంసి ఛైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడిద వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధి, ప్రజా సేవ చేసేవారినే గెలిపించండి

టిడిపి చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి రోషన్‌కుమార్

ప్రజాశక్తి - చింతలపూడి

ప్రజలకు సేవ చేసే వారికి, అభివృద్ధి చేసే వారికి ప్రజలు మద్దతిచ్చి గెలిపించాలని, ఎటువంటి ప్రలోభాలకు గురి కావొద్దని టిడిపి చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి సొంగ రోషన్‌కుమార్ అన్నారు. పట్టణంలో మెరకవీధిలో గురువారం ఇంటింటికి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అదేవిధంగా ప్రగడవరం పంచాయతీలో, కాంచనగూడెం, దేశవరం, శంకుచక్రపురం గ్రామాల్లో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. చింతలపూడిని చింతలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో చాలా సమస్యలు ఉన్నాయని, ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్ సహకారంతో అధిష్టానం వద్ద నుంచి నిధులు తీసుకొచ్చి ఒక మోడల్ నియోజకవర్గంగా తయారు చేస్తానని చెప్పారు. రోడ్లపై ప్రత్యేక దృష్టి పెడతామని, విద్య వైద్యానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో ప్రభుత్వాసుపత్రిలో వైద్యం అందేలాగా కృషి చేస్తామని తెలిపారు. నైపుణ్యమున్న విద్యార్థులను ప్రోత్సహిస్తానని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లక్ష ఉద్యోగాలు ఇస్తారన్నారు. వాలంటీర్లకు నెలకు రూ.పది వేల జీతం చంద్రబాబు ప్రకటించారని, వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తారని తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి అభివృద్ధి, సేవ చేసేవారికి మాత్రమే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ జగ్గవరపు ముత్తరెడ్డి, జనసేన పార్టీ నాయకులు మధుబాబు, ప్రగడవరం మాజీ ఎంపిటిసి రాజా పాల్గొన్నారు.

నరసాపురం :పట్టణంలోని 28, 29 వార్డులో జనసేన నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయనతో పాటు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు ఉన్నారు. ఇరువురు కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఓట్లు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, తుమ్మ భాస్కర్‌నాయుడు, కొల్లు పెద్దిరాజు, జక్కం శ్రీమన్నారాయణ, పోలిశెట్టి నళిని పాల్గొన్నారు.

'భీమవరం అభివృద్ధే అంజిబాబు ధ్యేయం'

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలనుకుంటున్న జనసేన భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు(అంజి బాబు)ను గెలిపించాలని ఆయన కుమారుడు పులపర్తి ప్రశాంత్ టిట్కో ఇళ్ల లబ్ధిదారులను కోరారు. భీమవరంలో టిక్కో లబ్ధిదారులతో గురువారం రాత్రి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ గృహాల నిర్మాణంలో సమస్యలు, రహదారులు, డ్రెయినేజీ, తాగునీరు, లీకేజీ వంటి సమస్యలను ఏకరువు పెట్టారు. తమ సమస్యలను పట్టించుకునే వారు లేరని, అద్దె గృహాల్లోనే తమకు బాగుండేదని, ఇక్కడికి తీసుకొచ్చి పడేశారని వాపోయారు. కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతుంటే మరోవైపు బ్యాంకు రుణాలు కట్టాలంటూ తాళాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పులపర్తి ప్రశాంత్ మాట్లాడుతూ టిడ్కో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. బ్యాంకు రుణాల బాధను కూడా తొలగించేందుకు పని చేస్తారని ప్రశాంత్ లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.

చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేస్తాం

టిడిపి నూజివీడు ఎంఎల్ఎ అభ్యర్థి పార్థసారథి

ప్రజాశక్తి - చాట్రాయి

టిడిపి కూటమి అధికారంలోకి రాగానే మిగిలిపోయిన చింతలపూడి ఎత్తిపోతల కాలువ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరందిస్తామని ఆ పార్టీ నూజివీడు ఎంఎల్ఎ అభ్యర్థి కొలుసు పార్థసారథి అన్నారు. మండలంలోని ఆరుగొలనుపేట, జనార్ధనవరం గ్రామాల్లో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనార్ధనవరంలో శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించి దళితుల సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పలగాని దుర్గారావు, వంగల సుబ్బారావు, కలకొండ భాస్కరరావు, మాదాసు చంద్రకళ, పలగాని లక్ష్మీనారాయణ, బుజ్జిగాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి - నరసాపురం

జనసేన నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సమక్షంలో కొప్పర్రు గ్రామానికి చెందిన పలువురు జనసేనలో చేరారు. వారికి బొమ్మిడి నాయకర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బందెల రవీంద్ర, పి.కిరణ్, నల్లి బుల్లిరాజు, కుశమ కిరణ్ పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరు మృతి

ఒకరికి స్వల్ప గాయాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మృతి చెందిన వ్యక్తి

మండలంలోని రమనక్కపేట సమీపంలో జాతీయ రహదారిపై గురువారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని రమనక్కపేట సమీపంలో జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు ద్వి చక్ర వాహనలు బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి ఘటన స్థలంలోనే మృతి చెందాడు. తీవ్ర గాయాలపాలైన మరొక వ్యక్తిని స్థానికులు జంగారెడ్డిగూడెంలోని ఏరియా ఆసుపత్రి కి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరొక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

సమ సమాజ స్థాపకుడు జ్యోతిరావు పూలే

ఘనంగా జయంతి వేడుకలు

ప్రజాశక్తి - భీమవరం

స్థానిక మెంటేవారితోటలోని సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద జ్యోతిరావుపూలే 197వ జయంతి వేడుకలు సిపిఎం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ పూలే దంపతులు సామాజిక న్యాయంకోసం, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడినవారిలో గొప్ప యోధులన్నారు. స్థానిక ప్రకాశం చౌక్ వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహిచారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ ఎపి బహుజన జెఎసి రాష్ట్ర అధ్యక్షులు కోనా జోసెఫ్, ప్రముఖ న్యాయవాది



పెనుమంట్రలో...

బొకూరి విజయరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌరుల సంక్షేమ సంఘం ఎం.వైకుంఠరావు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు బాలం వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, చర్మకార వృత్తిదారుల సంఘం నాయకులు రాజు, లక్ష్మయ్య, సత్యనారాయణ, ఎంఆర్‌పిఎస్ తెన్నేటి కిషోర్ పాల్గొన్నారు.

పాలకొల్లు : స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిసి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ బిసి సామాజిక తరగతి వృత్తిదారుల కళా ప్రదర్శనలు అందరిని అకట్టుకున్నాయి. ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ పాల్గొన్నారు. వైసిపి పాలకొల్లు అభ్యర్థి గుడాల గోపీ సారథ్యంలో, టిటిడి సభ్యులు మేకా శేషుబాబు

భీమవరంలో...

సారధ్యంలో నిర్వహించారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కెనాల్ రోడ్డులో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తాడేపల్లిగూడెం : సమ సమాజ స్థాపకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న పూలే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ చదువుకోవడం ద్వారా ఆర్థిక అసమానతలు తొలగి సమ సమాజం స్థాపించవచ్చని మహాత్మ జ్యోతిరావు పూలే ఆచరించి నిరూపించారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ప్రతిఒక్కరూ సామాజిక న్యాయానికి పాటుపడడం, సమ సమాజ స్థాపనకు కృషి చేయడం ద్వారా మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళులర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్వా డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ వడ్డి రఘురాం నాయుడు, ఎఎంసి ఛైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, చెన్న జనార్దనరావు పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే మహానేత అని జనసేన తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొగల్తూరు : బడుగు బలహీన తరగతుల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు గురువారం పంచాయతీ కార్యవర్గ సభ్యులు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయ సమీపంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, ఉప సర్పంచి బోనం నరసింహరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పెనుగొండ : స్థానిక కంచి కామాక్షమ్మ ఆలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎంఎల్‌సి మల్లు లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేండ్ర రాము, పిల్లి సత్తిరాజు, యువకులు పాల్గొన్నారు.

పెనుమంట్ర : పెనుమంట్రలో కెవిపిఎస్ మండల సమితి ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. పూలే చిత్రపటానికి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొడమంచిలి ప్రసన్న, గెడ్డం తేజ, కొట్టాల సంజు, గెద్దాడ బెంజిమన్, నెల్లి విలియం, బాలం తేజ, తాడి నాని, పిల్లి దీపక్, ఎం.రాజ్‌కుమార్ పాల్గొన్నారు. బడుగు, బలహీనుల ఉన్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని



తాడేపల్లిగూడెంలో...

ఎపిటిఎఫ్ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు పిఎన్‌వి.ప్రసాదరావు అన్నారు. పూలే జయంతి సందర్భంగా మార్టేరు సెంటర్‌లో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కడలి సుబ్రహ్మణ్యం, కడలి వెంకటేశ్వరరావు, కట్టా వెంకటరమణ, కడలి లక్ష్మీనారాయణ, భీమేశ్వరరెడ్డి, దొంగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గణపవరం : మండలంలోని జల్లి కాకినాడలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో సిపిఎం జిల్లా నాయకులు జక్కంశెట్టి సత్యనారాయణ, గణపవరం ఎంపిపి దండు వెంకట రామరాజు పాల్గొని మాట్లాడారు. అంటరానితనంపై పోరాటం చేసిన మహనీయుడు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచి బొక్కా చినరంగారావు, ఇందుకూరి ఆశోక చక్రవర్తి, పివిఆర్.సుబ్రహ్మణ్యం, పంపన శ్రీనివాసరావు, పంపన మాణిక్యాలరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి

ప్రజాశక్తి - ఆచంట

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టి పొందాలని తహశీల్దార్ ఐపి శెట్టి అన్నారు. ఆచంట మృత్యుంజయ సొసైటీ కార్యాలయం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు చేకూరి గోపాలకృష్ణకు తహశీల్దార్ ఐపి శెట్టి ట్రాక్ సీట్ అందించారు. ఈ సందర్భంగా మండల ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారి బి.నాగరాజు మాట్లాడుతూ రైతులందరూ కోతలు పూర్తయిన వెంటనే ధాన్యాన్ని ఆరబెట్టుకుని తేమ శాతాన్ని పరీక్షించుకోవాలని తెలిపారు. తేమ శాతం 17 కంటే మించకుండా ఉండాలన్నారు. రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి పి.విష్ణు, ఆర్‌బికె.ఇన్‌ఛార్జి కె.శృతి, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దార్ ఐపి శెట్టి

21 సీట్లు వెనక్కి ఇచ్చేయండి

(మొదటి పేజీ నుంచి)

దయ అన్నారు. ఆయన సేవలు ఇంకా ఉపయోగించుకోవాలన్నారు. జగన్ ప్రకటించిన అభ్యర్థులను బలపర్చాలని, వారి విజయానికి సహకరించాలని ముద్రగడ కోరారు. 2014లో అధికార దాహంతో ఉన్న చంద్రబాబు ఆ దాహం తీర్చుకోవడానికి కాపు, తెలగ, బలిజలకు రిజర్వేషన్లు పునరుద్ధరిస్తానని మోసగించాడన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయమంటే తనకు, తన కుటుంబానికి పరాభవం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఐదేళ్లు చంద్రబాబు పక్కనే ఉన్న పవన్ కళ్యాణ్ ఏనాడైనా నన్ను అలా ఎందుకు అవమానించారని చంద్రబాబును అడిగారా అని ముద్రగడ ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ పొత్తు పెట్టుకోవడంతో టిడిపి గ్రాఫ్ పెరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని అందరూ కోరుకునే వారని, 80 సీట్లు తీసుకుని, పవర్‌లో షేర్ అడగాలని అందరూ అభిప్రాయపడ్డారని అన్నారు. చంద్రబాబు మాత్రం లోకేష్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి యువ గళం పాదయాత్ర పెట్టించారన్నారు. అడిగిన సీట్లు ఇవ్వకుండా, పవర్ షేరింగ్ లేకుండా కేవలం 21 సీట్లకు పవన్ కళ్యాణ్ పరిమితం అయిపోవడం చాలా దారుణమని ముద్రగడ అభిప్రాయపడ్డారు. కాపు యువత జీవితాలతో ఆడుకోవద్దని, ఆ సీట్లు కూడా వెనక్కి ఇచ్చేసి పార్టీని విలీనం చేసేసి పవన్ షూటింగులకు వెళితే బాగుంటుందని సూచించారు. చంద్రబాబుకు కాపులను గుత్తగా కొనడానికి మార్కెటింగ్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారంటూ పవన్ కళ్యాణ్ పై మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ ముందు తాడేపల్లిగూడెం నుంచి పోటీ చేయాలనుకున్నారని, అయితే ఇక్కడ జనసేన అభ్యర్థి త్యాగాలు చేయడానికి సిద్ధంగా లేనని, వస్తే కాలు, చేయి తీసేస్తానని బెదిరించడంతో పవన్ కళ్యాణ్ పిఠాపురం వెళ్లిపోయారని తెలిపారు. లేకపోతే పవన్ కళ్యాణ్ ను ఓడించిన నాయకుడిగా కొట్టు సత్యనారాయణ గుర్తింపు పొందే వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ వడ్డి రఘురాం నాయుడు, మాజీ ఎంఎల్ఎ పసల కనక సుందరరావు, కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చినమిల్లి వెంకటరాయుడు మాట్లాడారు. వైసిపి పట్టణ అధ్యక్షులు గుండుబోగుల నాగు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కర్రి భాస్కరరావు, జి.బలుసులరావు, వీర్ల గోవింద్ పాల్గొన్నారు.

ఆరని 'టిక్కెట్' చిచ్చు..!

(మొదటి పేజీ నుంచి)

పిలిచి మాట్లాడకపోవడంతోనే సమస్యగా మారిందన్న భావన వ్యక్తమవుతోంది. నరసాపురం టిక్కెట్ జనసేనకు ఇచ్చేటప్పుడు మాజీ ఎంఎల్ మాధవనాయుడిని కూడా పిలిచి మాట్లాడితే సమస్య ఉండేది కాదన్న అభిప్రాయం నెలకొంది. పోలవరం, నూజివీడు, తణుకు అభ్యర్థుల ఎంపికలోనూ అధినాయకులు చేసిన తప్పిదలే గొడవలకు కారణమన్న ఇరుపార్టీల నేతల్లోనూ నెలకొంది.

ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి - పాలకొల్లు

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గురువారం పాలకొల్లు మసీదుల్లో ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. మసీద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ సేవా భావంతో ఇతరుల పట్ల ప్రేమ, కరుణతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జానీ, షేక్ శిలార్, అబ్దుల్ రౌఫ్, మహమ్మద్ మస్తాన్, నజీర్ జుబేద్ యాకత్ అలీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

గణపవరం: మండలంలోని గణపవవరంలో ముస్లిం సోదరులు రంజాన్ సందర్భంగా గురువారం స్థానిక మసీదు వద్ద రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రార్థన నిర్వహించారు. అనంతరం పేదలకు ఆర్థిక సహకారం అందించారు. పండుగ సందర్భంగా తయారుచేసిన సేమియా తీపి పదార్థాలను అందరికీ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పెనుమంట్ర : మండలంలోని మార్టేరు జామియా నూర్ మసీదులో గురువారం రంజాన్ పర్వదినం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింలు అంతా ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మసీదులో అత్యంత వైభవంగా ముస్లిం సోదరులందరూ రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ చదవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మసీద్ ప్రెసిడెంట్ గౌస్మొహుద్దీన్, సెక్రెటరీ షేక్ బాబ్జి, ట్రెజరర్ ఎమ్‌డీ ముక్తార్ పాల్గొన్నారు.

నరసాపురం: ముస్లిం సోదరులు ఎంతో ఘనంగా జరుపుకొనే రంజాన్ పండుగ ప్రార్థనలు గురువారం పట్టణంలోని మిషన్ హైస్కూల్ రోడ్డులోని ఈద్గాలో నిర్వహించారు. ముస్లిం సోదరులు ఒకచోట కూడి అన్నా దమ్ముల్లా కలిసి నమాజ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గా వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ బుల్లిమస్తాన్, దావూద్ ఖాన్, మౌలాలి ఖాన్, బడేవలి, ఆయుబ్ ఖాన్ పాల్గొన్నారు.

నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులు ఇద్దరు ఒకే చోట కనిపించారు. గురువారం మిషన్ హైస్కూల్ రోడ్డులోని ఈద్గా వద్ద జరిగిన రంజాన్ ప్రార్థనల్లో వారు పాల్గొన్నారు. ఈ ప్రార్థనలకు వైసిపి ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు, జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు ఒకేచోట కనిపించారు. సాధారణ రోజుల్లో వీరు కనిపించినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. కాని ఎన్నికల సమయంలో నేతలందరూ ఎన్నికల ప్రచారాల్లో బిజీగా ఉంటారు. రంజాన్ సందర్భంగా ముగ్గురు నాయకులు ఒకే వేదికపై కనిపించడం పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తాడేపల్లిగూడెం: మైనార్టీలైన ముస్లింలకు తాను అండగా ఉంటానని జనసన ఎంఎల్ఎ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా గురువారం ముస్లిం యువకులు బొలిశెట్టి నివాసానికి వచ్చి ఆయనకు రంజాన్ కీర్ తినిపించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ ముస్లిం యువతకు రంజన్ శుభాకాంక్షలు తెలుపుతూ, వారి కుటుంబాలలో అల్లా దీవెనలు, సుఖ సంతోషాలు విరజిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ముస్లింలలో అధికంగా మోటార్ ఫీల్డ్‌లో చిన్న చిన్న చేతివృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్నారని, వారందరికీ జగన్ ప్రభుత్వంలో ఉపాధి కరువైందన్నారు. దీంతో వారంతా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తున్నారని, ముస్లిం యువత విద్య వైపు ముగ్గు చూపి, ఉన్నత చదువులు చదువుకోవాలని తెలిపారు.

పెనుగొండ: ముస్లిం సోదరులు 30 రోజులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు పూర్తిచేసుకుని రంజాన్ పండుగ ఘనంగా నిర్వహించారని అవాజూ సంగం నాయకులు షేక్ పాదుషా అన్నారు. గురువారం పెనుగొండ జామియా మసీద్ దగ్గర ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈదేశంలో ముస్లిం, క్రైస్తవులు, హిందువులు కలిసిమెలిసి జీవిస్తుంటే బిజెపి ప్రభుత్వం దాని వెనక ఉన్న ఆర్ఎస్ఎస్ మతాల మధ్య చిచ్చు పెడుతూ ఎన్ఆర్సి, సిఎఎ చట్టాలను తీసుకొని ఈ చట్టాలు అమలు చేస్తుందన్నారు. హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు ఈ బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి మతసామరస్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు రబ్బాని, షాకీర్, ఖాదర్, హెూలీ, హుస్సేన్, గౌస్ ఆలీ పాల్గొన్నారు

మొగల్తూరు : ముస్లింసోదరులు రంజాన్ పండుగ వేడుకను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మొగల్తూరులోని దయ దాస్ పేటలో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రదర్శనగా కబరిన్ వద్దకు చేరుకుని వారి పూర్వీకులకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ప్రజలకు సేమియా పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో మత గురువు ఆపిసాబ్, సంఘ పెద్దలు మహబూబ్లీ పాల్గొన్నారు.

భీమడోలు: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గురువారం రంజాన్ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భాగంగా భీమడోలు, అంబరు పేట, పొలసానిపల్లి, పాతూరు, గుండుగొలను గ్రామాలలోని ముస్లిం ప్రార్థనాలయాల్లో సామూహిక నమాజ్ కార్యక్రమాలను నిర్వహించారు. భీమడోలులో మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ హసేన ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు మసీదు నుంచి భీమడోలు పురవీధుల మీదుగా ర్యాలీగా బయలుదేరి ఈద్గా చేరుతున్నారు. అక్కడ ఇమామ్ దిల్షాద్ రంజాన్ కార్యక్రమాలను ముస్లిం సోదరుల భాగస్వామ్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రంజాన్ నెల ప్రాముఖ్యత గురించి వివరించారు.

ముదినేపల్లి: ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని గురజ, ముదినేపల్లి, పెయ్యేరు, సంకర్షణపురం తదితర గ్రామంలోని మసీదుల్లో ముస్లింలు పెద్ద సంఖ్యలో చేరి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చిన్నలు, పెద్దలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దానాలు చేశారు.

ద్వారకాతిరుమల: మండలంలోని దొరసానిపాడు గ్రామంలో ఈద్గా వద్ద రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని, మత సామరస్యాన్ని, ఆత్మీయతను, సహృద్భావాన్ని చాటే అపురూపమైన పండుగ రంజాన్ అన్నారు. హిందూ, ముస్లింల మధ్య ఉన్న సోదర భావాన్ని పెంపొందించే పండగ రంజాన్ అని, ప్రతిఒక్క ముస్లిం కుటుంబంలో ఆనందాన్ని తీసుకు వస్తుందని ముస్లిం మత పెద్దలు అన్నారు.

నూజివీడు రూరల్: నూజివీడు పట్టణంలోని ప్రసిద్ధ ఈద్గా మైదానంలో రంజాన్ పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలో ఎంఎల్ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ త్యాగానికి, సహాయానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందన్నారు. కఠోరమైన ఉపవాస పార్థనలు అనంతరం పేదలకు సాయం చేస్తూ రంజాన్ పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు.

కలిదిండి : స్థానిక బస్టాండ్ సమీపంలోని ఈద్గా వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులు పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తమకు తోచిన రీతిలో దానధర్మాలు చేశారు. కోట కలిదిండిలోని పెద్ద మసీదు, చిన్న మసీదు, మిలటరీ పేట మసీదు పరిధిలోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనల్లో కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు నోబుల్ పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

భీమవరం రూరల్ : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని మాజీ ఎంఎల్ఎ, భీమవరం ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. గురువారం రంజాన్ సందర్భంగా నరసయ్య అగ్రహారంలోని సున్ని జామియా ఈద్గా మసీద్‌లో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, బండి రమేష్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, గంటా త్రిమూర్తులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు అత్యతం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆగిరిపల్లిలోని జామియా మసీద్, మక్కా మసీద్‌కు చెందిన ముస్లింలు జామీయా మసీద్ వద్ద గల ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. టిడిపి అభ్యర్థి కొలుసు పార్థసారధి ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.

ముసునూరు: మత సామరస్యానికి, సర్వమత సౌభ్రాతృత్వానికి, దాతృత్వానికి ప్రతీకైన రంజాన్ పండుగ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు టిడిపి నూజివీడు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి కొలుసు పార్థసారధి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

టి.నరసాపురం : మండలంలోని బోరంపాలెంలో షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో దర్గాలో జరిగిన రంజాన్ వేడుకల్లో పోలవరం నియోజకవర్గం జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు, కంపసాటి రమేష్ పాల్గొన్నారు.

జనసేన లీగల్ టీమ్ నియామకం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఎన్నికల్లో భాగంగా జనసేన ప్రతి నియోజకవర్గానికి లీగల్ టీమ్‌ను నియమించింది. భీమవరం నియోజకవర్గం లీగల్ టీమ్ బాక్ అండ్ సపోర్ట్‌గా ఉండపల్లి రమేష్ నాయుడు, సభ్యులుగా సుంకర ఎస్.చంద్ర, లీలా ఫణి శ్రీరామ్, ఎస్.కల్పనలను రాష్ట్ర ఛైర్మన్ సాంబశివ ప్రతాప్ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియమించారు. ఈ సందర్భంగా జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా లీగల్ ఇన్‌ఛార్జి ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి అంజిబాబు విజయానికి కృషి చేస్తూ జనసైనికులకు, వీర మహిళలు న్యాయ సహాయం అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు.

భగత్‌సింగ్ విజ్ఞాన కేంద్రం సేవలు అభినందనీయం

శ్రీజైన్ జ్యుయల్ పార్క్ యాజమాన్యం రాజేష్ జైన్

ప్రజాశక్తి - నరసాపురం

మీరా స్మారక గ్రంథాలయం భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమైన శ్రీజైన్ జ్యుయల్ పార్క్ యాజమాన్యం రాజేష్ జైన్ కొనియాడారు. స్థానిక మీరా గ్రంథాలయం నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణకు ఐదు కుట్టుమిషన్లు అందజేసిన రాజేష్ జైన్ చేతుల మీదుగా శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరా స్మారక గ్రంథాలయం భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ద్వారా నిత్యం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం గ్రంథాలయ నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కౌరుపెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు ఇరువురు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ఆర్థిక సౌలభ్యం కలిగించాలనే ఉద్దేశంతో ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ కల్పిస్తున్నామన్నారు. శిక్షణలో నైపుణ్యం సాధించిన మహిళలకు భవిష్యత్తులో దాతల సహకారంతో ఉచితంగా కుట్టు మిషన్‌లను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విజ్ఞాన కేంద్రం నిర్వహణ కమిటీ సభ్యులు కౌరు నరసింహస్వామి, గుత్తుల సాగర్, పొగాకు నారాయణరావు, పొన్నాడ రాము, నోములు కొండ, వాస రామలింగం, మహిళా సంఘం నాయకురాలు పొగాకు పూర్ణ, శిక్షణ నిర్వహకురాలు యడ్లపల్లి ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు అందజేస్తున్న రాజేష్

రోగులకు విసన కర్రలు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

వేసవికాలంలో ఎండలో ఎక్కువగా తిరగకూడదని, పండ్లు, పండ్ల రసాలు, మంచినీరు, కొబ్బరి బొండాలు తీసుకోవడం మంచిదని ప్రభుత్వాసుపత్రి సుపరింటెండెంట్ డాక్టర్ మాధవి కళ్యాణి అన్నారు. గురువారం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రభుత్వాసుపత్రిలోని 46 మంది రోగులకు కూజాలు, విసనకర్రలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాధవి కళ్యాణి మాట్లాడుతూ నీటి శాతం ఎక్కువగా ఉండే పదార్థాలను తీసుకోవాలని, విసనకర్రలు వేసవిలో ఉపశమన సాధనంగా పని చేస్తాయని అన్నారు. అనంతరం డాక్టర్లు రంగారావు, సుబ్బలక్ష్మి, పద్మ, హారిక వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రిటైర్డ్ మున్సిపల్ టీచర్ జి.మార్టిన్ ఆర్థిక సహకారంతో 46 మందికి మట్టి కుండలు, విసన కర్రలను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల అన్న సమారాధన

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరులోని కోట రోడ్డులో ఉన్న దత్త సాయి ఆలయంలో గురువారం అన్న సమారాధన చేశారు. మొగల్తూరు గ్రామానికి చెందిన పువ్వాడ రాజా సూర్య లక్ష్మి దంపతుల మనవడు రాజేశ్వర సుహాన్ పుట్టినరోజు పురస్కరించుకుని అనంతపల్లి రాధాకృష్ణ, శేషారత్నం దంపతుల కుమారుడు రంజిత్ కుమార్, సుష్మాల వివాహ వార్షికోత్సవ పురస్కరించుకుని, బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న సమారాధనలో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

మొగల్తూరు : పేరుపాలెం సౌత్‌లో కనకదుర్గా బీచ్‌లో ఉన్న అష్టలక్ష్మి సమేత మత్స్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం భారీ అన్న సమారాధన చేశారు. మత్స్యనారాయణస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అష్టలక్ష్ములు సమేత మత్స్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, కళ్యాణం చేశారు. అనంతరం ఆలయప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో ప్రజలు పాల్గొన్నారు.

పుంతలో ముసలమ్మకు సారె సమర్పణ

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలోని రాయపేటలో వేంచేసియున్న చక్రసహిత పుంతలో ముసలమ్మ(శీతల మాత) అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా గురువారం భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారె సమర్పించారు. ముందుగా మంగళ వాయిద్యాలు, కోలాట ప్రదర్శనల మధ్య సారెను రాయిపేట వీధుల్లో ఊరేగించారు. అనంతరం అమ్మవారికి చీరలు, కుంకుమ, పసుపు, పువ్వులు, పళ్లు, మిఠాయిలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తమ్మిశెట్టి బాబ్జి, ఉపాధ్యక్షులు పోలిశెట్టి వెంకట తాతారావు, కావలి వెంకటరత్నం నాయుడు, తాడి రామసత్యం, కార్యదర్శి దేవరపు సుబ్బారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

15న భీమవరానికి సిఎం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

సిఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర ఈనెల 15వ తేదీన భీమవరం చేరుకుంటున్నట్లు ఎంఎల్ఎ కార్యాలయం వైసిపి నాయకులు గురువారం వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సుయాత్ర గుడివాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అనంతరం, ఏలూరుపాడు, జువ్వల పాలెం మీదుగా భీమవరం సాయంత్రం ఐదు గంటలకు చేరుకుని బైపాస్ రోడ్‌లో స్థానిక ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ నూతనంగా నిర్మిస్తున్న నివాసం వద్ద బహిరంగ సభ నిర్వహించినట్లు తెలిపారు.

బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా సతీష్

ప్రజాశక్తి - నరసాపురం

బిజెపి నరసాపురం అసెంబ్లీ కన్వీనర్‌గా మేకల శక్తేశ్వర కుమార్(సతీష్) నియామకం చెందారు. సతీష్‌కు నియామక పత్రం జిల్లా ప్రధాన కార్యదర్శులు కోమటి రవికుమార్, పులపర్తి వేంకటేశ్వరరావు అందజేశారు.

పోల్‌రాజు కెనాల్‌కు తాగునీరు విడుదల

చేపల చెరువులకు నీటిని మళ్లించకుండా చర్యలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని ప్రధాన పంట కాలువల్లో ఒకటైన పోల్‌రాజు కెనాల్‌కు జల వనరుల శాఖాధికారులు తాగునీటిని విడుదల చేశారు. గుడ్లవల్లేరు లాకు వద్ద నుంచి బుధవారం సాయంత్రం తాగునీటిని విడుదల చేశారు. ప్రస్తుతం కాలువ ద్వారా నీరు మండలంలో ప్రవేశించింది. మండలంలో మంచినీటి చెరువులు అడుగంటి నీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. మండలంలోని 32 పంచాయతీల్లోని తాగునీటి చెరువుల్లో దాదాపు అన్నీ అడుగంటాయి. ఈ నేపథ్యంలో అధికారులు సిబి కెనాల్‌కు ఈ నెల ఎనిమిదో తేదీన నీరు విడుదల చేయగా, పోల్ రాజు కెనాల్‌లో గురువారం నీరు వచ్చి చేరింది. పోల్‌రాజు కెనాల్‌కు ప్రస్తుతం 140 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేశారు. దీంతో గ్రావిటీ ద్వారా మంచినీటి చెరువులకు నీరిచ్చే అవకాశం లేదు. ఆయిల్ ఇంజన్లు ఏర్పాటు చేసుకుని కాలువలోని నీటిని గ్రామ పంచాయతీల కార్యదర్శులు లిఫ్ట్ చేసుకునే పరిస్థితి ఏర్పడింది. కాలువల ద్వారా వచ్చే తాగునీటిని ఆక్వా రైతులు చేపల చెరువులకు మళ్లించకుండా పోలీస్, రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో నిఘా బృందాలు ఏర్పాటు చేసి నీటి చౌర్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జల వనరుల శాఖ ముదినేపల్లి సెక్షన్ ఎఇఇ వివి.కిషోర్ తెలిపారు. నీరు కైకలూరు మండలంలోని శివారు గ్రామాలకు చేరుకున్న తర్వాత ముదినేపల్లి మండలానికి వంతు ఇచ్చే అవకాశం ఉంది. మరో రెండు రోజులు తర్వాత గాని పోల్‌రాజ్ కెనాల్ నుంచి మండలంలోని పంచాయతీ మంచినీటి చెరువులకు కాలువ నుంచి నీరు లిఫ్ట్ చేసుకునే అవకాశం లేదు.

పోల్‌రాజు కెనాల్‌ను పరిశీలించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

మంచినీటి చెరువులను గ్రామ పంచాయతీల కార్యదర్శులు పూర్తిస్థాయిలో నింపుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎన్‌వివి.సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లిలో పోల్‌రాజ్ కెనాల్‌లో ప్రవహిస్తున్న కృష్ణానది నీటి ప్రవాహాన్ని అధికారులతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృష్ణా నది నుంచి వచ్చే నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలన్నారు. వ్యవసాయ, ఆక్వా చెరువుల అవసరాలకు ఈ నీటిని వినియోగించరాదన్నారు. కాలువ ద్వారా ప్రవహించే నీటిని ఆక్వా రైతులు దారి మళ్లిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి ఎద్దడిని తట్టుకునే విధంగా పంచాయతీ చెరువులను పూర్తిస్థాయిలో నింపి ప్రజలకు తాగునీటి కొరత రాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయనతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ త్రినాథబాబు, ఎంపిడిఒ ఎన్‌ఎం.గంగాధరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ వివి కృష్ణారావు, ఇఒపిఆర్‌డి దూల లక్ష్మీనారాయణ ఉన్నారు.

పోల్‌రాజ్ కెనాల్‌కు విడుదల చేసిన నీరు

మాట్లాడుతున్న హీరో నవదీప్

ఏలూరులో 'లవ్‌మౌళి' టీం సందడి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

లవ్ మౌళి మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఏలూరులోని ఎస్‌విసి మాల్‌లో హీరో నవదీప్, హీరోయిన్ పంఖురి గిద్వాని, మ్యూజిక్ లిరికిస్ట్ అనంత శ్రీరామ్, మూవీ నటీనటులు సందడి చేశారు. ఈ సందర్భంగా అనంతశ్రీరామ్ మాట్లాడుతూ కొన్ని సినిమాలు వృత్తిపరంగా రాస్తామని, ఇలాంటి సినిమాలు వ్యక్తిగత సంతృప్తి కోసం రాస్తామని చెప్పారు. ఆత్రేయకు అభినందనలాగా, వేటూరికి గీతాంజలి లాగా, అనంత శ్రీరామ్‌కి లవ్ మౌళి మిగిలిపోతుందన్నారు. లవ్ మౌళి సినిమా ఒక అందమైన ప్రయాణమన్నారు. ప్రేమతో నిండిన దృశ్య కావ్యమన్నారు. అనంతరం నవదీప్ మాట్లాడుతూ ఒక మంచి సినిమా తీశామనే నమ్మకంతో ఉన్నామని, రిలీజ్ అయిన తర్వాత ప్రేక్షకులను చూడమనడం కంటే ముందు నుంచే మూవీ గురించి ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలనే ఆలోచనతో ఉన్నామని చెప్పారు. లవ్ మౌళి సినిమా నిజ జీవితానికి రిలేటెడ్‌గా ఉంటుందన్నారు. త్వరలో విడుదల కానున్న సినిమాను ప్రేక్షకులందరూ తప్పకుండా చూడాలన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మి

జాబ్‌చార్ట్ ప్రకారం పని చేయించాలి

వాలంటీర్ హెల్త్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ

ప్రజాశక్తి - భీమవరం

ఆశావర్కర్లకు ప్రభుత్వం ప్రకటించిన జాబ్ చార్ట్ ప్రకారమే పని చేయించాలని ఎపి వాలంటరీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (ఆశ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చింతపల్లి లక్ష్మి అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు నిబంధనల పేరుతో పని భారాన్ని మోపడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్ల పని నిబంధనలను తెలియజేస్తూ సర్క్యులర్ విడుదల చేసిందని, దానికి విరుద్ధంగా అనేక పిహెచ్‌సిల్లో అధికారులు పని ఒత్తిడితో వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. సబ్‌సెంటర్‌లో, సచివాలయాల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విధిగా ఉండాలని, సంతకాలు పెట్టాలని, రకరకాల పద్ధతుల్లో అధికారుల వేధింపులను ఒత్తిడిని వ్యతిరేకించారు. ఇటీవల యూనిఫారాలు పిహెచ్‌సిలకు ఇవ్వకుండా ఆశావర్కర్లను భీమవరం రప్పించి ఇవ్వడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పనిచేయకపోయినా ఆన్‌లైన్ పనులు చేయాలని ఒత్తిడి చేయడం అధికారులకు తగదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం స్థానిక సమస్యలపై చర్చించి పరిష్కారానికి జాయింట్ సమావేశం నిర్వహించాలన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి దిగుపాటి జ్యోతి మాట్లాడుతూ జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఆశావర్కర్లు చేసిన వివిధ ఆందోళనలు, ఉద్యమాలు ప్రభుత్వం తీసుకున్న చర్యలపై రిపోర్టు ప్రవేశపెట్టారు. జిల్లా వైద్య శాఖాధికారులు ఆశా వర్కర్ల పనిని సమన్వయం చేయడంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొన్ని పిహెచ్‌సిల్లో జరుగుతున్న వేధింపులు అరికట్టాలని, పలు సమస్యలపై జిల్లా అధికారులకు రాతపూర్వకమైన విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి ఎస్.లారెన్స్‌కుమారి, నాయకులు పి.రాజేశ్వరి, ప్రశాంతి, రూప, పద్మ, ఆదిలక్ష్మి, దేవి, జయంతి, రత్నకుమారి, వరలక్ష్మి, బేగం పాల్గొన్నారు.

ధాన్యం రైతులకు మద్దతు ధర కల్పించాలి

కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాలన్

ప్రజాశక్తి - పెనుగొండ

దాళ్వా సాగులో జిల్లాలో అధికంగా సాగు చేసిన ఎస్‌ఎల్-10, పిఆర్-126 వరి రకాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలో వారు గురువారం పర్యటించారు. దేవ గ్రామంలో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.గోపాలన్ మాట్లాడుతూ అధిక దిగుబడులతో పాటు ఎటువంటి చీడ పీడలనైనా తట్టుకోగల శక్తి ఉన్న ఈ వరి రకాలను రైతులు విరివిగా పండించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రకాలకు సూపర్ ఫైన్ ధరను నిర్ణయించి కొనుగోలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లాలో కోతకు వచ్చిన ఈ వరి రకాలకు (బస్తాకు 75 కేజీలు) రూ.1673, 1121 వరి రకాలకు రూ.1637 మద్దతు ధర చెల్లించాల్సి ఉందన్నారు. కాని మిల్లర్లు, కమిషన్‌దారులు కుమ్మక్కై పచ్చి ధాన్యం పేరుతో బస్తా రూ.1230 నుంచి రూ.1250 వరకు కొనుగోలు చేసి రైతును విపరీతంగా దోపిడీ చేస్తున్నారన్నారు. తక్షణమే తహసీల్దార్, వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో తెరచి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూక, తేమశాతం పేరుతో రైతులు నష్టపోకుండా నిబంధనలను సడలించి ధాన్యం కొనుగోలు పర్యవేక్షించాలని కోరారు. మరో పది రోజుల్లో కోతకు వచ్చే వరి పంటలకు మద్దతు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు చిలుకూరి శ్రీనివాస్, కౌరు జగన్నాథం, వేడంగి సర్వేశ్వరరావు, మామిడిశెట్టి వెంకట్రావు, రైతులు బొక్కా శ్రీనివాస్, నెక్కంటి శ్రీనివాస్, బొంతు వెంకటరమణ పాల్గొన్నారు.

పంటను పరిశీలిస్తున్న నాయకులు

కొనసాగిన ఆమరణ నిరాహార దీక్షలు



దీక్షల్లో టిడిపి నేతలు

ప్రజాశక్తి - ఉండి

చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఉండి అసెంబ్లీ సీటును ఎంఎల్‌ఎ మంతెన రామరాజుకే కొనసాగించాలని ఉండిలోని పార్టీ కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చెన్నంశెట్టి హరినాయుడు, యండగండి యూనిట్ ఇన్‌ఛార్జి కాలా గణేష్‌లు చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష గురువారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిష్టానం మొదటి విడతలోనే ఇచ్చిన మాట ప్రకారం ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజునే కొనసాగించాలని, లేకపోతే కంచుకోటను కోల్పోవడం తథ్యమని అన్నారు. మంతెన రామరాజు ఉండి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలకు అండగా ఉన్నారన్నారు. 2019 ఎన్నికలకు ముందు అర్ధాంతరంగా పార్టీ మారిన రఘురామకృష్ణంరాజుకు ఉండి అసెంబ్లీ స్థానాన్ని కేటాయిస్తే ఆయనతో నడిచేందుకు టిడిపి క్యాడర్ సిద్ధంగా లేదన్నారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జుత్తిగ శ్రీనివాస్, చెన్నంశెట్టి హరినాయుడు, కాల గణేష్ ఆరోగ్య పరిస్థితిని ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పరిశీలించారు. ఈ దీక్షలో పార్టీ మండలాధ్యక్షులు కరిమెరక నాగరాజు, ప్రధాన కార్యదర్శి కిన్నెర వెంకన్న, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేరిచర్ల కృష్ణంరాజు, నాయకులు కాగిత మహంకాళి, రుద్రరాజు యువరాజు, కోమటి నరేంద్రబాబు, ఇర్రింకి బుజ్జి, ముగ్గళ్ల సత్యనారాయణ, యశోద కృష్ణ, ఆరిమిల్లి గంగాధరరావు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి

ఆచంట : రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని విధిగా పాటించాలని ఆచంట ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామినాయుడు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదుల నమోదు కోసం 08814 297299 కంట్రోల్ రూమ్‌ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుల కోసం 24 గంటలూ సిబ్బంది, పర్యవేక్షణ అధికారులను నియమించినట్లు తెలిపారు. వీటితో పాటు సి విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకుంటారన్నారు. రాజకీయ పార్టీల ఇంటింటా ప్రచారాలను వీడియో సర్వే బృందాలు ఆధ్వర్యంలో రికార్డింగ్ చేయనున్నట్లు తెలిపారు. దాని ఆధారంగా పోర్టర్ ఆఫ్ ఎవిడెన్స్‌లో నమోదు చేసి జిల్లా ఎన్నికల అధికారి నిర్ణయించిన ప్రకారం ఇప్పటికే రాజకీయ పార్టీలకు అందించిన రేట్ ఛార్జీ ప్రకారం పార్టీల వారీగా ఖర్చు నమోదు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా రూ.ఏడు లక్షలు, పోలీసుల ద్వారా రూ.8,44,220 నగదును సీజ్ చేశామని తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘనపై ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేశామని చెప్పారు. నియోజకవర్గంలో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, 11 వీడియో సర్వే బృందాలు తనిఖీలు చేస్తున్నాయని తెలిపారు.

నేడు ఇవిఎం, వివిపాడ్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ

ప్రజాశక్తి - ఏలూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇవిఎం, వివి ప్యాడ్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల సమక్షంలో ఈ నెల 12వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ తెలిపారు. ఈ మేరకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణకు సంబంధిత అధికారులకు, సిబ్బందికి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇవిఎం, వివిపాడ్స్ యంత్రాలు కేటాయింపు చేయనున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 120 శాతగా యంత్రాలు కేటాయింపు చేయాలని ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉన్నాయని తెలిపారు. ఇవిఎం, వివిపాడ్స్ యంత్రాలు తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందన్నారు. పోలీస్ బందోబస్తు మధ్య వాటిని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలిస్తామన్నారు. జిల్లాలోని 1743 పోలింగ్ స్టేషన్లకు 4184 బ్యాలెట్ యూనిట్లు, 4184 కంట్రోల్ యూనిట్లు, 4534 వివిప్యాట్లు సిద్ధం చేస్తున్నారు. ఇవిఎం, వివిపాడ్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణకు ముగ్గురు అధికారులను ఇన్‌ఛార్జులుగా నియమించారు. ఈ ప్రక్రియ నిర్వహణకు పోలీస్ బందోబస్తు బారీ కేడింగ్, మెడికల్ క్యాంప్, జిపిఎస్ వాహనాల ఏర్పాటు తదితరాల సంబంధించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

భీమవరం : ఇవిఎం, వివిపాడ్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల సమక్షంలో శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నరసాపురం సెగ్మెంట్ కింద అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇవిఎం, వివిపాడ్స్ యంత్రాలు కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఇవిఎం, వివిపాడ్స్ యంత్రాలు తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందన్నారు. పోలీస్ బందోబస్తు మధ్య వాటిని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలిస్తామన్నారు. ఎన్నికల రోజున ఓటు వేయడానికి వచ్చే పౌరులు ఓటరు గుర్తింపు కార్డు తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఓటర్ కార్డు లేకపోయినప్పటికీ ఓటు వేసే వెసులుబాటు ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ఇసిఐ ధ్రువీకరించిన 12 రకాల గుర్తింపు కార్డులను అనుమతిస్తున్నట్లు తెలిపారు.